ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక



ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526



శనివారం | 05-04- 2025 సంపుటి: 16 , సంచిక: 05, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada




# బీజేపీలో రాముడి లొల్లి

## రాజాసింగ్ X కిషన్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 4 (ప్రజాకలం ప్రతినిధి): బీజేపీలో రాముడి వివాదం నడుస్తోంది. ముఖ్యంగా కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డికి, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మధ్య వివాదం రోజు రోజుకూ పెరిగిపోతోంది. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతం రావును

తరువాయి 2వ పేజీలో...

- అంబర్ పేట నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థి శోభాయాత్ర
- తనకు పోటీగా పెట్టిస్తున్నారన్న గోషామహల్ ఎమ్మెల్యే
- హిందువుల ఐక్యతను చాటడమే తన లక్ష్యమని వెల్లడి
- గౌతం రావుకు టికెట్ కేటాయింపుపైనా అసంతృప్తి
- బీజేపీలో ముదురుతున్న వివాదం



## స్టాక్ మార్కెట్ క్రాష్

10 లక్షల కోట్లు ఆవిరి

- వెంటాడిన అగ్ర రాజ్యం సుంకాలు
- 931 పాయింట్లు పడిపోయిన నిఫ్టీ

2లో

## మూగ జీవాలు కూడా రేవంత్ రెడ్డిని క్షమించవు..

- మండిపడ్డ హరీశ్‌రావు



సిద్దిపేట ఏప్రిల్ 4 (ప్రజాకలం ప్రతినిధి): సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ఫెయిల్ అయ్యారని, ఆయనను మూగజీవాలు కూడా క్షమించవు అని మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. ఏప్రిల్ 27 న వరంగల్‌లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ ముఖ్య నాయకులతో హరీశ్‌రావు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. సిద్దిపేటకు 25 ఏళ్ల గులాబీ జెండా కీర్తి ఉంది.. పార్టీ పెట్టి లక్ష్యం సాధించి.. ఆ లక్ష్యంతో అద్భుతమైన అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిపిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ.. బీఆర్ఎస్ జెండా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## యాసంగిలోనూ సన్న వడ్లకు 500 రూపాయల

# బోనస్ చెల్లిస్తాం

- 4 దశల్లో ఇందిరమ్మ ఇండ్ల సహాయం గ్రీన్ చానల్ ద్వారా విడుదల
- నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



పాలేరు ఏప్రిల్ 04( ప్రజా కలం న్యూస్) నేలకొండపల్లి మండల పరిధి లోని శుక్రవారం యాసంగి పంట కొను గోళ్ల సమయంలోనూ సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు, యువత, రైతుల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిందని అన్నారు. గత పాలకులు రాష్ట్రంపై అప్పుల భారం మోపినప్పటికి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల 65 వేల మంది రైతులకు

తరువాయి 2వ పేజీలో...



## హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు

# ప్రభుత్వం కసరత్తు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ సమావేశం..
- ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను కోరిన సుప్రీం కోర్టు.. నివేదిక కోసం సీఎస్ కసరత్తు

హైదరాబాద్, ఏప్రిల్ 4 (ప్రజాకలం ప్రతినిధి): కంచ గచ్చిబౌలి భూముల వివాదంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఎస్ ,రెవెన్యూ ,జీహెచ్ఎంసీ, అటవీ,హెచ్ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది.

తరువాయి 2వ పేజీలో...

## రేషన్ కార్డుదారులకు శుభవార్త

- ఈ-కేవైసీ గడువు మళ్లీ పెంపు
- ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడగింపు



2లో



## నిజామాబాద్లో జోరుగా క్రికెట్ బెట్టింగ్

వెయ్యి మందిని ఊబిలోకి దింపిన ముఠా

16 మంది అరెస్ట్

2లో

ఐటీ, గేమింగ్, మనీ లాండరింగ్ కేసులు నమోదు

## ఇతర వర్గాలను కించపరిచే పాటలు,

# ప్రసంగాలు వద్దు

- కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ
- వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశంలో సీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్, ఏప్రిల్ 4 (ప్రజాకలం ప్రతినిధి): నగరంలో నిర్వహించే శ్రీరామ నవమి శోభాయాత్రకు దేశ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, శోభాయాత్రను శాంతియుతంగా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నగర సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులతో సీతారాంబాగ్‌లోని ద్రౌపది గార్డెన్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో సీపీ సీవీ ఆనంద్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ



తరువాయి 2వ పేజీలో...



2లో

## కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటైనయ్

- మజ్లిస్‌ను గెలిపించేందుకే ఎమ్మెల్సీ పోటీకి దూరం
- త్వరలోనే ఆరెండు పార్టీలు కలిసే బహిరంగ సభకు ప్లాన్
- కేంద్ర మంత్రి బండి సంజయ్

## వక్ఫ్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

| అనుకూలంగా | వ్యతిరేకం |
|---|---|
| 128 | 95 |

తెల్లవారు జామున 2.45కు బిల్లు పాస్



- ఇది చారిత్రాత్మక మలుపు: మోదీ
- రాజ్యాంగంపై దాడి: సోనియా గాంధీ
- సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం: స్టాలిన్



2లో

## హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పోటీ

ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్. గౌతమ్ రావు పేరును ప్రకటించిన బీజేపీ



హైదరాబాద్, ఏప్రిల్ 4 (ప్రజాకలం ప్రతినిధి): హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థిగా ఎన్. గౌతమ్ రావు పేరును బీజేపీ ప్రకటించింది. ఇప్పటికే ఈ స్థానం మజ్లిస్‌కు వదిలేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది.

2లో



2లో

## పీజీ మెడికల్ విద్యార్థులకు హైకోర్టులో ఊరట

- మిగిలిన ఫీజుపై ఒత్తిడి చేయొద్దని కాలేజీలకు ఆదేశం

## పట్టణాల అభివృద్ధికి నిధులు కేటాయించండి

- కేంద్ర గృహనిర్మాణ,పట్టణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శిని కలిసిన ఎంపీ ఎమ్మెల్యేలు



నిజామాబాద్ ఏప్రిల్ 4 (ప్రజాకలం ప్రతినిధి): నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జగిత్యాల, నిజామాబాద్ పట్టణాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్ర గృహ నిర్మాణ పట్టణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ను ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనా రాయణ, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమా ర్ లు కోరారు. శుక్రవారం ఢిల్లీ నిర్మాణ్ భవన్ లోని కేంద్ర గృహని ర్మాణ, పట్టణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యదర్శి

తరువాయి 2వ పేజీలో...

# బీజేపీలో రాముడి లొల్లి

మొదటి పేజీ తరువాయి...

ప్రకటించడంపై రాజాసింగ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వీ లైనప్పుడల్లా పరోక్షంగా కిషన్ రెడ్డిపై వ్యాఖ్యలు చేస్తున్నారు. గులాంగిరి చేసేటోళ్లకే పోస్టులు, టికెట్లు ఇస్తారా..? అని పేర్కొన్నారు. అన్ని పదవులూ మీ (సికింద్రాబాద్) పార్లమెంటు ని యోజకవర్గానికే ఇస్తారా..? అంటూ కామెంట్ చేశారు. మిగతా సెగ్మెంట్ లో బీజే సీనియర్లు కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. అదే సమయంలో రాజాసింగ్ ఓ ఫ్లెక్సీని విడుదల చేశారు. తాను ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి సందర్భంగా నగరంలో శోభాయాత్ర నిర్వహిస్తానని, ఈ సారి గౌతం రావు ఆధ్వర్యంలో అంబర్పేట నుంచి మరోయాత్ర చేయిస్తున్నార ని పేర్కొన్నారు. తనకు పోటీగానే ఈ శోభాయాత్ర పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. అందుకే గౌతం రావుకు టికెట్ కేటాయించారని పేర్కొన్నారు. తన ఉద్దేశం హిందువుల ఐక్యతను చాటడమని అన్నారు. తాను ప్రతి ఏటా నిర్వహించే శోభాయాత్రను నిర్వీర్యం చేసేందుకే మరో యాత్ర పెట్టిస్తున్నారంటూ పేర్కొన్నారు. 'మీరు కాదు మీ అయ్యలు వచ్చినా నా దగ్గరికి వచ్చే రామ భక్తులను ఆపలేరు' అంటూ కామెంట్ చేశారు.

## మూగ జీవాలు కూడా రేవంత్ రెడ్డిని క్షమించవు..

మొదటి పేజీ తరువాయి...

నాడు 2001లో సిద్దిపేట కొనాయపల్లి వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం.. సిద్దిపేట ప్రజల ఆశీస్సులు తీసుకోని కేసీఆర్ గులాబీ జెండా ఎగరేశారని గుర్తు చేశారు. సిద్దిపేట వాళ్ళు లేని బహిరంగ సభ లేదు.. ఎక్కడ సభ అయినా.. ఎక్కడ ఎన్నికలు అయిన ఆదిలాబాద్ నుండి అలంపూర్ వరకు సిద్దిపేట నాయకులు పని చేశారని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డి పాలన పెయిల్ అయింది.. హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండు, భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకున్నాడు. చివరకు మూగ జీవాలు కూడా రేవంత్ రెడ్డిని క్షమించవు. రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి చేతులు ఎత్తేసిండు. వానకాలం రైతుబంధు ఎగొట్టిన డబ్బులు 13 వేల కోట్లు.. రుణమాఫీ చేసింది 14 వేల కోట్లు అంటే రైతుబంధు ఎగొట్టి రుణ మాఫీ సగం చేసిండు. ఈగ గింతే రుణమాఫీ అని అసెంబ్లీ లోనే చెప్పి చేతులు దులుపుకున్నాడు అని హరీశ్ రావు మండిపడ్డారు. ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి. సిద్దిపేట నియోజకవర్గం నుండి 20 వేలకు పైన జన సమీకరణ ఉండాలి. పెద్ద ఎత్తున తరలి రావాలి. సిద్దిపేట కీర్తిని మరో సారి చాటి చెప్పాలి. విద్యార్థి యువత ఆధ్వర్యంలో వెయ్యి మందితో పాదయాత్ర, 100 ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించాలి. 27న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి పల్లెలో, పట్టణంలో గులాబీ జెండా ఎగరేయాలి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## యాసంగిలోనూ సన్న వడ్లకు 500 రూపాయల

# బోనస్ చెల్లిస్తాం



మొదటి పేజీ తరువాయి...

20 వేల 671 కోట్ల రూపాయలు 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని, గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన 8 వేల కోట్ల రైతుబంధు నిధులను చెల్లించామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడి కంటే అధికంగా ఎకరానికి 12 వేల రూపాయలు రైతు భరోసా నిధులు అందిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో ధాన్యం పండిస్తున్నారని అన్నారు. యాసంగి లో కూడా రైతుల పండించిన ధాన్యానికి 500 రూపాయల బోనస్ బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు. మిల్లర్లు రైతుల నుండి తరుగు పేర అర కిలో తగ్గించిన కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. శ్రీరామ నవమి నుంచి ఇందిరమ్మ ఇళ్లను రాజకీయాలకతీతంగా అర్హులందరికీ మొదటి దశలో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రీన్ చానల్ ద్వారా 4 దశలలో నిధుల విడుదల జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు వేసిన తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల సహాయం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, నేలకొండపల్లి మండల తహసీల్దార్ మానిక్ రావు, ఎంపిడివో ఎర్రయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్టాక్ మార్కెట్ క్రాష్

### 10 లక్షల కోట్లు ఆవిరి

ముంబై: ట్రంప్ విధించిన సుంకాల ఎఫెక్ట్ భారతీయ స్టాక్ మార్కెట్ పైపడింది. ఫలితంగా మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ముఖ్యంగా మెటల్, ఐటీ, ఫార్మా స్టాక్స్ అమ్మకాలు వెల్లువెత్తాయి. దీంతో సెన్సెక్స్ 931 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ మళ్లీ 23వేల దిగువకు చేరింది. బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.10 లక్షల కోట్లు ఆవిరయ్యాయి. ఈ ఉదయం 76,160.09 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,295.36) స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. ఆతర్వాత రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇం ట్రాడేలో 75,240.55 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 930.67 పాయింట్ల నష్టంతో 75,364.69 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 345.65 పాయింట్ల నష్టంతో 22,904 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.85.22గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, టాటా మోటార్స్, ఎల్అండ్టో, అదానీ పోర్ట్స్ ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, హెల్దీఎఫ్సీ బ్యాంక్, నెస్లే ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ భారీగా క్షీణించి 67.15 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3118 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# రేషన్ కార్డుదారులకు శుభవార్త

### ఈ-కేవైసీ గడువు మళ్లీ పెంపు - ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడగింపు



హైదరాబాద్, ఏప్రిల్ 04: రేషన్ కార్డుదారులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డుదారుల కోసం e-KYC ప్రక్రియ గడువును మళ్లీ పొడిగించింది. ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ వరకు దీనిని పొడిగించినట్లు ప్రకటించింది. అసలు అయితే మార్చి 31వ తేదీ వరకు ఈ గడువు విధించిన సంగతి తెలిసిందే. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్ధిదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకతను నిర్ధారించడం.. అలాగే అర్హత లేని వ్యక్తుల దుర్వినియోగాన్ని నివారించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పొడిగింపు వల్ల ఇప్పటి వరకు e-KYC పూర్తి చేయని రేషన్ కార్డుదారులు ఏప్రిల్ 30 వరకు ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చునని సూచించింది. అధికారులు సైతం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించింది. ఎందుకంటే మరోసారి గడువు పొడిగించే అవకాశం ఉండక పోవచ్చని వివరిస్తున్నారు. e-KYC పూర్తి చేయని వారి రేషన్ కార్డులు రద్దు కావచ్చునని స్పష్టం చేస్తుంది. దీని వల్ల ఉచిత రేషన్ సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొంది. ఈ విషయంలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం గత కొన్ని నెలలుగా ప్రచారం నిర్వహిస్తోంది. e-KYC ప్రక్రియను సులభంగా పూర్తి చేయడానికి రేషన్ షాపులు, ఆధార్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లను సంప్రదించవచ్చునని కేంద్రం స్పష్టమైన వివరణ ఇచ్చింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అందుకు గడువు సైతం విధించింది. ఈ గడువు పూర్తయిన వెంటనే.. ప్రభుత్వ సిబ్బంది విచారణ చేపట్టి.. అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు ఒక్క రేషన్ కార్డు సైతం మంజూరు చేయలేదంటూ ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డు మంజూరు చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన హామీ ఇచ్చిన విషయం విదితమే.

# వక్ఫ్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

**అనుకూలంగా 128**

**వ్యతిరేకం 95**

### తెల్లవారు జామున 2.45కు బిల్లు పాస్



**ఇది చారిత్రాత్మక మలుపు: మోదీ**

**రాజ్యాంగంపై దాడి: సోనియా గాంధీ**

**సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం: స్టాలిన్**



ఢిల్లీ: వివాదాస్పద వర్ఫ్ (సవరణ) బిల్లు 2025 పార్లమెంటు ఆమోదం పొందింది. రాజ్యసభలో 14 గంటల పాటు సుదీర్ఘ చర్చ అనంతరం నిన్న తెల్లవారుజా మున ఆమోదముద్ర పడింది. అధికార విపక్షాల మధ్య విమర్శలు, ప్రతి విమర్శల తర్వాత జరిగిన ఓటింగ్ జరిగింది. 128 మంది బిల్లుకు అనుకూలంగా, 95 మంది సభ్యులు వ్యతిరేకంగా ఓటేశారు. ఓటింగ్ ఆధారంగా రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ దన్కడ్ బిల్లును ఆమోదించారు. దిగువ, ఎగువ సభల్లో వక్స్ సవరణ బిల్లు ఆమోదం పొందడం వల్ల రాష్ట్రపతి ఆమోదం కోసం పంపన్నారు. రాష్ట్రపతి ఆమోదించిన తర్వాత వక్స్ సవరణ బిల్లు చట్టంగా మారుతుంది. వక్స్ బిల్లును మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నిన్న రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ముస్లింల హక్కులను ప్రభుత్వం గుంజుకుంటోంద న్న ప్రతిపక్షాల ఆరోపణను ఆయన తోసి పుచ్చారు. ముస్లిం మహిళలకు సాధికారత తీసుకురావడంతోపాటు అన్ని ముస్లిం తెగల హక్కులను ఇది పరిరక్షిస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. బిల్లుకు వ్యతిరేకంగా కొందరు ప్రతిపక్ష సభ్యులు నల్ల చొక్కాలు ధరించారు.

**చరిత్రాత్మక మలుపు: మోదీ**

వక్స్ బిల్లు పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదం పొందడం చరిత్రాత్మక మలుపు అని ప్రధాని మోదీ పేర్కొన్నా రు. కొన్ని దశాబ్దాలుగా వర్ఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపిం చిందన్నారు. ప్రస్తుతం బిమ్ స్టెక్ సదస్సు నిమిత్తం థాయ్లాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించారు. "వక్స్ సవరణ బిల్లుకు పా ర్లమెంట్ ఆమోదం తెలపడం ఓ చరిత్రా త్మక మలుపు. సామాజికఆర్థిక న్యాయం, పారదర్శకత, సమ్మిళిత వృద్ధి కోసం మన సమష్టి అన్వేషణలో ఓ కీలక ఘట్టం. ఇలాంటి చట్టాల బలోపేతం కోసం సహకరించిన కమిటీ సభ్యులు, చర్చల్లో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞత లు. ఇందులో సవరణల కోసం పార్లమెం టరీ కమిటీకి తమ విలువైన సూచనలు పంపిన పౌరులకు ప్రత్యేక ధన్యవాదాలు" అని ప్రధాని తన పోస్ట్ లో పేర్కొన్నారు.

**రాజ్యాంగంపై దాడి : సోనియా గాంధీ**

వక్స్ సవరణ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. వక్స్ బిల్లు రాజ్యాంగంపై దాడి అని కాంగ్రెస్ అగ్రనేత నేత ఎంపీ సోనియా గాంధీ అభివర్ణించారు. బిల్లును లోక్ సభలో 'బుల్ డోజ్' చేశారన్నారు. సమాజంలో మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి బీజేపీ బిల్లు తెచ్చిందని దుయ్యబట్టింది. రాజ్యసభలో కాంగ్రెస్ తరపున చర్చను ప్రారంభించిన ఎంపీ సయ్యద్ నాసిర్ హుస్సేన్ అధికార పార్టీ దేశ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నదని విమర్శించారు.

## హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు

# ప్రభుత్వం కసరత్తు

మొదటి పేజీ తరువాయి...

దీంతో నివేదిక తయారీపై సీఎస్ ఫోకస్ పెట్టారు. కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది.

**భట్టి విక్రమార్కతో సీఎస్ సమావేశం..**

కంచ గచ్చిబౌలి భూముల వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోమ శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతి కుమారి, అటవీ ,రెవెన్యూ, హెచ్ఎండిఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు. శనివారం నుంచి మంత్రుల కమిటీ జేఏసీలతో సంప్రదింపులు జరుపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నివేదిక కోసం సీఎస్ కసరత్తు మొదలుపెట్టారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధమవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం ఉదయం తీసుకెళ్లారు. దీనిని సుమోటోగా తీసుకుని అత్యవసరంగా విచారించాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వివాదాస్పద స్థలానికి స్వయంగా వెళ్లి.. పరిశీలించి.. మధ్యాహ్నం మూడున్నర గంటల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)ను ఆదేశించి ంది. అయితే, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, హైకోర్టు విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం.. నివేదిక వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచిద్దామంటూ బదులిచ్చింది. గడువులోపు నివేదిక అందడంతో గురువారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. "కంచ గచ్చిబౌలిలో పనులు జరుగుతున్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో లేదు. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలోనే ఉంది. పిటిషనర్లు గూగుల్ చిత్రాల ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. అది పారిశ్రామిక ప్రాంతం" అని నివేదించారు. ఆయన వాదనలతో విభేదించిన ధర్మాసనం.. అది అటవీ ప్రాంతమా? కాదా? అన్నది కాదని, అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. "హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో తీవ్ర ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంస కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా ఉన్నట్టుంది.

## ఇతర వర్గాలను కించపరిచే పాటలు,

# ప్రసంగాలు వద్దు

మొదటి పేజీ తరువాయి...

సంఘటనలు జరుగకుండా 20 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు. యాత్రలో షీటీమ్స్, సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేశామన్నారు. శోభాయాత్రను డ్రోన్‌లు, సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూము నుంచి పర్యవేక్షిస్తామని తెలిపారు. సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు కొనసాగుతున్న శ్రీరామ నవమి శోభా యాత్రలో విగ్రహాల ఎత్తు గురించి జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు, ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. యాత్రను మధ్యాహ్నం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ట్రయల్ రన్ చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకులు డ్రోన్లను వినియోగించేందుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. పెద్ద శబ్దాలతో డీజే వినియోగించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా, సౌండ్ సిస్టం వినియోగించుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. శోభా యాత్ర ప్రశాంతంగా ముగిసేలా వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ.. శోభా యాత్రలో ఇబ్బందలు తలెత్తకుండా రోడ్ల మరమ్మతు, లైటింగ్, వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మంగళ్‌హాట్ నుంచి పురానాపూల్, జుమ్మేరాత్ బజార్, సిద్ది అంబర్ బజార్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, కోఠి, ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా మీదుగా హనుమాన్ వ్యాయామశాల వరకు ఓపెన్ టాప్ జీప్‌లో ప్రయాణిస్తూ రూట్‌ను పరిశీలించారు. ఈసమన్వయ సమావేశంలో అడిషనల్ సీపీ విక్రం సింగ్ మాన్, జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయల్ డేవిస్, డీసీపీలు, భాగ్యనగర్ శ్రీరామనవమి ఉత్సవ సమితి సభ్యులు, ఆర్ అండ్ బీ, విద్యుత్, అగ్నిమాపక శాఖ, ఆర్టీసీ, జలమండలి, ఆర్‌టీఏ, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

# నిజామాబాద్లో జోరుగా క్రికెట్ బెట్టింగ్

### వెయ్యి మందిని ఊబిలోకి దింపిన ముఠా - 16 మంది అరెస్ట్

### ఐటీ, గేమింగ్, మనీ లాండరింగ్ కేసులు నమోదు

నిజాబాబాద్: క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టును నిజామాబాద్ జిల్లా పోలీసులు రట్టు చేశారు. వందలాది మందిని మోసం చేసిన 16 మంది బెట్టింగ్ ముఠా సభ్యులను అరెస్టు చేశారు. రెండు వేర్వేరు కేసుల్లో వీరిని అరెస్టు చేసిన పోలీసులు నిందితుల నుంచి రూ.56వేల నగదుతో పాటు 9 సెల్ఫోన్లు, 34 ద్విచ క్రవాహనాలు, క్రెడిట్, డెబిట్ కార్డులు స్వాధీనంచే సుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... ఆర్మూర్, ఐదో టౌన్ పరిధిలో కొంతమంది బెట్టింగ్ లు నిర్వహిస్తున్నారు. అదే విధంగా భారతిరాణి కాలనీలో ఆన్లైన్ లో క్రికెట్ బెట్టింగ్ లు నిర్వహిస్తున్నారు. ఈ ముఠా సుమారు వెయ్యి మందిని బెట్టింగ్ ఊబిలోకి దింపింది. 5వేల రూపాయల వరకు బెట్టింగ్ ద్వారా లావాదేవాలు చేస్తున్నారు. ఆ ప్రకారం ఇప్పటికే రెండు వందలకు పైగా యువకులు బెట్టింగ్ ముఠా చేతిలో మోసపోయారు. రెండు కేసుల్లో 16 మందిని అరెస్టు చేసిన పోలీసులు నిందితులపై ఐటీ, గేమింగ్ మనీ లాండరింగ్ చట్టాల కింద



కేసులు సమోదు చేశారు.

**హనుమకొండలో ఒకరి అరెస్ట్**

హనుమకొండ: క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్న ఓ వ్యక్తిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి రూ.10,500ల నగదు, ఒక స్మార్ట్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్నారన్న సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు హన్మకొండలోని కొంత మందిపై నిఘా పెట్టారు. ఆ క్రమంలో బెట్టింగ్ నిర్వహిస్తున్న గిరిధర్ అనే యువకున్ని అరెస్టు చేసిన పోలీసులు అతని నుంచి పది వేల ఐదు వందల సగదుతో పాటు సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కావటి రాకేష్, దౌడు నితిన్ అనే మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటైనయ్

### - మజ్లిసన్ను గెలిపించేందుకే ఎమ్మెల్సీ పోటీకి దూరం

### - త్వరలోనే ఆరెండు పార్టీలు కలిసే బహిరంగ సభకు ప్లాన్

### - కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడుతున్నాయంటూ భారతీయ జనతా పార్టీ చేస్తున్న ఆరోపణలు నిజమేనని తేలిపోయిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఆ రెండు పార్టీల మధ్య ఫెవికాల్ బంధం మరోసారి బట్ట బయలైందన్నారు. 'మొన్నడీలిమిటేషన్ పేరుతో ఒక్కటయ్యారు. నిన్నవక్స్ బోర్డు బిల్లుపై కాంగ్రెస్ తో కలిసి కేంద్రానికి వ్యతిరేకంగా ఓటేశారు. ఇవాళ మజ్లిస్ ను గెలిపించేందుకు రెండు పార్టీలు హైదరాబాద్మెల్సీ పోటీకి దూరమమ య్యాయి. ఇక బీఆర్ఎస్ అవినీతి కేసుల సంగతి సరేసరి.. నీరుగార్చేశారు. వారి కుమ్మక్కు రాజ కీయాలకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? త్వరలో తెలంగాణలో కలిసే బహిరంగ సభను నిర్వహించబోతున్నాయి. ఈసభ ఏర్పాట్లు రెండు పార్టీలు కలిసే పనిచేస్తున్నయ్. ఎవరిని పిలవాలో కలిసే డిసైడ్ చేస్తున్నయ్' అని అన్నారు.

# పట్టణాల అభివృద్ధికి నిధులు కేటాయించండి

మొదటి పేజీ తరువాయి...

కటికి తల శ్రీనివాస్ ఐఏఎస్ ని ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని జగిత్యాల నిజామాబాద్ పట్టణాల పురోగతిపై కార్యదర్శితో చర్చించారు. ఇందూర్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నగర సుందరీకరణ, రోడ్స్, పార్క్స్ వంటి నిర్మాణాల అంశాలపై కూడా చర్చించారు. ఇందుకు ప్రధాన కార్యదర్శి సానుకూలంగా స్పందించారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పట్టణాల అభివృద్ధికి కావాల్సిన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రధాన కార్యదర్శి తెలిపినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడు తూ.. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని పట్టణాల అభివృద్ధి ధ్యేయంగా మంత్రిత్వ శాఖ కార్యదర్శిని కలిసినట్లు తెలిపారు.

## పీజీ మెడికల్ విద్యార్థులకు

# హైకోర్టులో ఊరట

### - మిగిలిన ఫీజుపై ఒత్తిడి చేయొద్దని కాలేజీలకు ఆదేశం

హైదరాబాద్: ఫీజుల విషయమై పీజీ మెడికల్, డెంటల్ కోర్సుల విద్యార్థులకు హైకోర్టులో కాస్త ఊరట లభించింది. ట్యూషన్ ఫీజుల్లో మిగిలిన మొత్తాన్ని చెల్లించాలంటూ ఒత్తిడి తీసుకురాకూడదని వైద్య కళాశాలలను ఆదేశించింది. అయితే పిటిషన్ వేసిన విద్యార్థులకే ఆ ఆదేశాలు వర్తిస్తాయని స్పష్టం చేసింది. 2023-2026 బ్లాక్ పీరియడ్‌కు మెడికల్ పీజీ మేనేజ్‌మెంట్ కోటా సీటు ట్యూషన్ ఫీజును ఏడాదికి రూ.5.8 లక్షల నుంచి రూ.24 లక్షలకు, కన్వీనర్ కోటా ఫీజును రూ.3.2 లక్షల నుంచి రూ. 7.75 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దీన్ని సవాల్ చేస్తూ డాక్టర్ అద్వైత శంకర్ సహా 124మంది మెడికల్ పీజీ విద్యార్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లను సింగిల్ జడ్జి ధర్మాసనం కొట్టేసింది. దీంతో పిటిషనర్లం



దరూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో రిట్ అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై గురువారం తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ రేణుకతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు విన్న ధర్మాసనం.. మిగిలిన ఫీజు చెల్లించాలంటూ ఒత్తిడి చేయరాదని, వారిని తరగతులకు అనుమతించాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను పదిరోజులకు వాయిదా వేసింది.



## గళం మీద కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, పోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

శనివారం, ఏప్రిల్ 05, 2025




## ఉపాధి హామీ పనులు పరిశీలన

రుద్రంగి, ఏప్రిల్ 04, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామి పనులను శుక్రవారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జవ్వాజి



విమల పరిశీలించారు. కూలీలతో ఆమే మాట్లాడారు. వేతనం సరిగా వస్తుందా లేదా అని అడుగగా మూడు వారాలు అయితుంది జీతాలు రావడంలేదని, వచ్చిన రోజుకు రూ. 70 నుండి 80 వస్తున్నాయని తెలిపారు. కొలతల ప్రకారం వస్తాయంటూ అధికారులు చెపుతున్నారని, తీసిన మట్టిని 15 మీటర్ల దూరంలో వేయాలంటే ఎలా వారిచ్చిన కొలతల ప్రకారం ఎలా తీస్తారని ఆమే ముందు వాపోయారు. మీరు అధైర్య పడవద్దని మీకు మా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భముగా విమల పై అధికారులతో ఫోన్లో మాట్లాడారు. కూలీలకు సరైన వేతనాలు వచ్చేలా చూడాలని, వేసని దృష్ట్యా వారితో ఉదయమే పనులు చేపట్టాలని, పని ప్రదేశాలలో నీడ, మంచినీటి వసతి, మెడికల్ కిట్ తప్పనిసరిగా ఉండాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో కూలీల మద్దతుతో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఆమేతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుక బాబు ఉన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ప్రారంభం

రుద్రంగి ఏప్రిల్ 04, (ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బిజెపి




ఈ మధ్యకాలంలో మహాత్మా గాంధీని బాబాసాహెబ్ అంబేద్కర్ ను రాజ్యాంగాన్ని అవహేళనగా మాట్లాడుతూ పైశాచిక ఆనందం పొందుతున్న మతతత్వ బిజెపి పార్టీ స్వతంత్ర భారతదేశంలో స్వతంత్ర పోరాటంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను దేశ అభివృద్ధికి వారు వేసిన పునాదులను ఈ దేశ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని, మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజల హక్కులను కాలరాస్తూ బడుగు బలహీన వర్గాలకు అందాల్సిన ఫలాలు అందకుండా చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, ఆలయ చైర్మన్ కొమిరే శంకర్, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి నాయకులు ఎర్రం గంగ నర్సయ్య, తర్రే మనోహర్, గండి నారాయణ, తూం జలపతి, బైరి గంగ మల్లయ్య, సామ మోహన్ రెడ్డి, ఇప్ప మహేష్, ధర్నా మల్లేశం, పల్లి గంగాధర్, స్వర్గం పరందాములు, సూర యాదయ్య, పడాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ దర్గా నిర్మాణం

### - కలెక్టరేట్ లో ఫిర్యాదు చేసిన రాష్ట్రీయ హిందూ పరిషత్ అధ్యక్షుడు రాజేష్ పటేల్



పెద్దపల్లి,ఏప్రిల్ 04: (ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లి పట్టణంలోని విష్ణుపురి కాలనీలో ప్రభుత్వ భూమిలో అక్రమంగా దర్గా నిర్మాణం జరిగిందని రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు జాపతి రాజేష్ పటేల్ ఆరోపించారు. ఈ నిర్మాణం చట్టవిరుద్ధమని,వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ లో వినతి పత్రం సమర్పించారు. అనంతరం విలేకరులతో జాపతి రాజేష్ పటేల్ మాట్లాటుడూ పెద్దపల్లి రెవెన్యూ శివారులోని విష్ణుపురి కాలనీలో సర్వే నంబర్ 891లో ఎకరం 21 గుంటల ప్రభుత్వ భూమి ఉందని,దాని విలువ దాదాపు15 కోట్ల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. అయితే,ఈ భూమిలో రాత్రికి రాత్రే ఒక దర్గా నిర్మించారని,ఇది చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమించి దర్గా నిర్మించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే ఈ నిర్మాణాన్ని తొలగించి,ప్రభుత్వ భూమిని రక్షించాలని జిల్లా కలెక్టరేట్ లో అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నట్లు అధ్యక్షుడు జాపతి రాజేష్ పటేల్ తెలిపారు.

## ఒలంపియాడ్ పరీక్ష ఫలితాల్లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

రాయికల్ ఏప్రిల్ 04 (ప్రజా కలం ప్రతినిధి)

దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల జరిగిన ఎక్స్ ప్లోర ఒలంపియాడ్ పరీక్ష ఫలితాల్లో రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ



కనపరిచారు. ఒకటవ తరగతి చదువుతున్న ఎన్. ప్రాచి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు, మూడో తరగతి చదువుతున్న జి. హిందూ రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు, నాలుగో తరగతి చదువుతున్న జి. శ్రీమాన్య రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు, ఆరో తరగతి చదువుతున్న ఏ. కార్తికేయలు రాష్ట్రస్థాయిలో రెండు ర్యాంకు సాధించినట్లు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈ విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసి అభినందించినట్లు తెలిపారు. పాఠశాల చైర్మన్ సింగని రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గంగానగర్ మిలీనియం క్వార్టర్స్ లో జిఎం పాదయాత్ర..

గోదావరిఖని, ఏప్రిల్ 04: (ప్రజా కలం ప్రతినిధి)

గోదావరిఖని, గంగానగర్ మిలీనియం క్వార్టర్స్ లో ఉద్యోగుల వసతులు, సంక్షేమంలో భాగంగా ఆర్జీ.1 జిఎం డి. లలిత్ కుమార్ శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిఎం, గుర్తింపు సంఘం నాయకులు, అధికారులు తో కలిసి నిర్వహించారు. ఉద్యోగుల క్వార్టర్లలలో అందుతున్న సదుపాయాలను, క్వార్టర్ లలో సానిటేషన్, త్రాగునీటి సరఫరా, సివిల్ వర్క్స్, ఎలక్ట్రికల్ సంబందించి స్వయంగా ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు నీటి సరఫరా జరుగుతున్నదా లేదా క్వార్టర్ లలో సానిటరీ సంబందించిన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరాలో ఏమైనా అంతరాయాలు కలిగిన క్వార్టర్ల లలో ఏమైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని జిఎం తెలియజేశారు. పరిసరాలలో చెత్త లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కంపెని కార్మికుల సంక్షేమం కోసం అనేక వసతులు, సదుపాయాలూ కల్పిస్తుందని అన్నారు. ఉద్యోగుల క్వార్టర్ లలో అవసరమైన అన్ని రకాల సదుపాయాలను కల్పించుటకు కంపెని ఎల్లప్పుడూ ముందు ఉంటుందని జిఎం పేర్కొన్నారు. కార్మికుల క్వార్టర్ లలో సానిటేషన్, విద్యుత్, త్రాగునీటి సరఫరా, సివిల్, ఎలక్ట్రికల్ సంబందించి ఎలాంటి



ఇబ్బందులు కలగా కుండా చూడాలని సంబందిత అధికారులకు జిఎం ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరీ కె.స్వామి, డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, ఏఐ.టి.యు.సి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం, రంగు శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, డిజీఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్, ఎస్.సి సివిల్ వర వరప్రసాద్, ఎన్విరాన్ మెంట్ ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఫారెస్ట్ అధికారి కర్ణ, సీనియర్ పిఒ హనుమంత రావు, సెక్యూరిటి అధికారి వీరారెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

## ఆర్జీ-1 సింగరేణి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు..

గోదావరిఖని, ఏప్రిల్ 04: (ప్రజా కలం ప్రతినిధి)

ఆర్జీ.1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ఆదేశాల మేరకు సింగరేణి వైద్య ఆరోగ్యశాఖ ఏరియా ఆసుపత్రి విభాగం ద్వారా సింగరేణి ప్రభావిత గ్రామమైన లింగాపూర్ గ్రామములో శుక్రవారం హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపు లో సాదారణ జబ్బులు, మధుమేహం, బీపీ యొక్క లక్షణాలు, దుష్ప్రభావాలు



మరియు నివారణ చర్యల గురించి పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కారం పద్మ మాట్లాడుతూ.. సాదారణ జబ్బులు, బి.పి, మధుమేహం ఉన్నవారు మందులు క్రమం తప్పకుండా వాడుతూ నియంత్రణలో ఉంచుకోవాలని తెలిపారు. మధుమేహం వచ్చే అవకాశాలు ఎవరికి ఎక్కువగా ఉంటాయి మరియు మధుమేహ వ్యాధి లక్షణాలు గురించి వివరించడం జరిగింది. సాదారణంగా దీర్ఘకాలిక సమస్యల గురించి వివరించడం జరిగింది. వ్యాధి లక్షణాలు కనిపిస్తే సకాలంలో గుర్తించి వైద్యులను సంప్రదించాలి అని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడం ద్వారా మధుమేహ వ్యాధిని నివారించవచ్చు అని నివారణ-నియంత్రణ కు సంబందించిన వివిధ మార్గాలను తెలిపారు.

ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, మేనేజర్ మల్లిఖార్జున్ యాదవ్, అధిక సంఖ్యలో గ్రామస్తులు తమ ఆరోగ్య పరిరక్షణ కొరకు మెడికల్ చేకఫ్ చేయించుకోవడం జరిగింది.

## వలస కార్మికులకు మైగ్రేషన్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తప్పనిసరి..

### - రైస్ మిల్, ఇటుక బట్టీ వలస కార్మికులకు మైగ్రేషన్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లేని కార్మికులను పనిలో పెట్టుకున్న యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

### - ప్రభుత్వ నిఘా విభాగం స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఎన్ఫోర్స్మెంట్ విజిలెన్స్ లేబర్ ఆఫీసర్లతో తనిఖీ లు నిర్వహించాలి




గోదావరిఖని, ఏప్రిల్ 04 (ప్రజా కలం ప్రతినిధి)

అంతర్రాష్ట్ర కార్మికుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్న సందర్భంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోనీ రైస్ మిల్స్, ఇటుక బట్టీ ఇతర ఇండస్ట్రీ లలో పనిచేసే వలస కార్మికులకు ఎలాంటి అంతరాష్ట్ర మైగ్రేషన్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్స్ లేకుండానే యదేచ్ఛగా కమిషన్ బ్రోకర్ ఏజెంట్ల ద్వారా అతి తక్కువ రేట్లకు రామగుండం ప్రాంతంలోని రైస్ మిల్ ఇండస్ట్రీస్, ఇటుక బట్టీల యజమానులు ధనార్జనే ధ్యేయంగా అంతరాష్ట్ర వలస కార్మికులను ఇక్కడికి రప్పించి అతితక్కువ కూలి రేట్లకు వలస కార్మికుల తో పనులు చేపిస్తున్నారని ఏఐటీయూసీ రామగుండం నగర కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం శనిగరపు చంద్రశేఖర్ లు శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆయా రాష్ట్రాల్లో ఆ కార్మికులపై ఎలాంటి అసాంఘిక ఇతర కేసులకు నేరాలకు సంబంధించిన వెరిఫికేషన్, ఎంక్వయిర్లు చేసి ఏలాంటి నేరస్తులు కాదని అక్కడి ప్రభుత్వం నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వకుండానే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని వారి స్వార్థ వ్యాపారాల కోసం ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని ఇక్కడి ప్రాంత పరిసరాలను కల్తీమయం చేస్తున్నారని వారు ఆరోపించారు. తక్షణమే రైస్ మిల్ ఇటుక బట్టి ఇతర వ్యాపారాలలో ఉన్న వలస కార్మికుల కు మైగ్రేషన్ సర్టిఫికెట్ ఉందా లేదా అని పరిశీలన చేయకుండానే వలస కార్మికుల ను తీసుక వచ్చినా యాజమాన్యలా పై చర్యలు తీసుకోవాలని, తక్షణమే కార్మికులను ఇక్కడి నుండి వారి ప్రాంతాలకు పంపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక నిరుద్యోగ కార్మికులకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత కార్మిక అధికారులపై ఉందని అన్నారు. అంతేకాకుండా రైస్ మిల్లుల్లో గంజాయి మొక్కలను పెంచుతూ అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నట్టు రైస్ మిల్ యాజమాన్యాల పై ఇదివరకే పత్రికలలో రావడం జరిగిందనీ వారు ఆరోపించారు. వలస కార్మికులను మత్తులో ముంచి వారినీ శ్రమ ఆర్థిక దోపిడీ గురి చేస్తున్నారని రైస్ మిల్లుల్లో ఇటుక బట్టీలలో పనిచేసే వలస మహిళ కూలీలపై ఇప్పటికే అనేక అత్యాచారాలు, అఘాయిత్యాలు, హత్యలు జరుగుతునే ఉన్నాయని, అలాంటివి ఇంకా ఎన్ని జరుగుతాయోనని అనుమానాలు కలుగుతున్నాయని దీనిపై పూర్తి గా నిఘ విభాగంతో స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఎన్ఫోర్స్మెంట్ విజిలెన్స్ లేబర్ ఆఫీసర్లతో ఆకస్మిక తనిఖీలు చెప్పాట్టాలని వారు పేర్కొన్నారు. ఇటుక బట్టి రైస్ మిల్లులలో ఇతర ఇండస్ట్రీ లలో స్థానిక హమాలీ కార్మికులకు పని దొరకక అడ్డ కూలీలుగా మారుతున్నారని రైస్ మిల్లల్లో,ఎక్కడ చూసినా అంతరాష్ట్ర కార్మికులే దర్శనమిస్తున్నారని నాటి నుండి నేటి వరకు కూడా ఇంకా స్థానికులకు నిరుద్యోగులకు పనులు దొరకకపోవడం విచారకరమన్నారు. అంతర్రాష్ట్ర వలస కార్మికుల మైగ్రేషన్స్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ లేకుండానే రైస్ మిల్ ఇటుక బట్టి ఇతర ఇండస్ట్రీలలో పనులలో ఇలాగే కొనసాగితే పోరాటాలు తప్పవని యజమాన్యాలను, ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.

## శ్రీరామనవమి ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 04 (ప్రజాకలం):శ్రీరామనవమి పండుగ పురస్కరించుకొని ఎస్సారెస్పీ క్యాంప్ లో గల శ్రీ కోదండ రామాలయం లోపల బయట పరిసరాల్లో పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ పర్యవేక్షించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఆలయ పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచాలని బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. పట్టణంలో గల మిగతా ఆలయాల్లోనూ పారిశుద్ధ పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్, నరేష్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



### ఘనంగా ముందస్తు శ్రీరామనవమి వేడుకలు

## జరుపుకున్న గ్రీన్ వుడ్ స్కూల్ విద్యార్థులు

రాయికల్ ఏప్రిల్ 04 ప్రజా కలం (ప్రతినిధి)

రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్ వుడ్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు ముందస్తు శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా పిల్లలు వేషధారణలో సంస్కృతిగా కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన కరస్పాండెంట్ మిట్టపల్లి



మహేష్ రెడ్డి మాట్లాడుతూ రాముని జీవితం అందరికీ ఆదర్శమని రామాయణం అందరు విద్యార్థులు చదవదగ్గ గొప్ప మహా కావ్యమని భారతదేశం లోని అన్ని భాషల యందు అన్ని ప్రాంతాలనందు ఈ కావ్యం ఎంతో ఆదరణీయం పూజనీయం. 24,000 శ్లోకాలతో కూడిన రామాయణం భారతదేశంలో, హిందూ ధర్మం చరిత్ర, సంస్కృతి నడవడిక నమ్మకాలు ఆచారాలపై అనితరమైన ప్రభావం కలిగిఉంది. రామాయణంలో శ్రీ సీతారాముల పవిత్ర చరిత్ర వర్ణింపబడింది తండ్రీకొడుకులు భార్యాభర్తలు అన్నదమ్ములు యజమాని సేవకులు మిత్రులు రాజు ప్రజలు భగవంతుడు భక్తుడు వీరందరి మధ్య గల సంబంధబాంధవ్యములు ప్రవర్తనా విధానములు రామాయణములో చెప్పబడినవి చాలా మంది అభిప్రాయములో రామాయణములోని పాత్రలు ఆదర్శ జీవనమునకు ప్రమాణముగా స్వీకరిస్తారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి యజ్ఞశ్రీ అనిత హెడ్మాస్టర్ రాజేష్ ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు

## జిర్డ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో తెలుగు విశ్వ వాసు సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



మేడిపల్లి ఏప్రిల్ 4 ( ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం పోరుమళ్ళ గ్రామంలో జిర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలుగు ఉగాది విశ్వ వాసు నమ సంవత్సర క్యాలెండరు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ చేతుల మీదిగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిర్డ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు అంగడి ఆనంద్ చేస్తున్న పలు సామజిక సేవ కార్యక్రమలను అభినదించారు. మున్ముందు కూడా ఇలాంటి సామజిక కార్యక్రమలు ఇంకా ఎన్నో చేయాలనీ కొనియాడారు ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధం వినోద్ యాదవ్ మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి భీమారం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ఉమ్మడి రవి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు,మాజీ జడ్పీటీసీ కుందారపు జలందర్, మాజీ సర్పంచులు బొంగోని రాజగౌడ్, తెలు నరేష్, కొండ్ర గంగాధర్, ఊర్మట్ల నర్సయ్య, మారుతీ గౌడ్, ఎస్సి సెల్ అధ్యక్షులు మ్యాదరి లాజర్, రావు శ్రీనివాస్,సల్మాన్, బక్కూరి నరేష్, ఊర్మట్ల లక్ష్మణ్, బొమ్మేనా ప్రశాంత్, అజయ్ గౌడ్, సయ్యద్, చారి, తదితరులు మండల నాయకులు పాల్గొన్నారు.

## 38 వ డివిజన్ అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం..



గోదావరిఖని, ఏప్రిల్ 04: (ప్రజా కలం ప్రతినిధి) రామగుండం నగరపాలక సంస్థ గోదావరిఖని, 38వ డివిజన్, ఇందిరానగర్ అంగన్వాడి కేంద్రం లో శుక్రవారం నిర్వాహకురాలు జి. రజిత ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి నిర్వహకురాలు రజిత పిల్లల చేత అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి, భవిష్యత్తులో పిల్లలు ఉన్నత చదువులు చదువుకొని మంచి ప్రయోజకులు కావాలని, భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని పిల్లల్ని ఆశీర్వదించారు. ప్రైవేట్ స్కూల్స్ కు దీటుగా గవర్నమెంట్ స్కూల్స్, అంగన్వాడి స్కూల్స్ నిర్వహిస్తున్నామనీ.. అంగన్వాడి టీచర్లకి సమగ్రాభివృద్ధి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. పిల్లలు సమగ్ర అభివృద్ధి జరగడానికి కావలసిన మెటీరియల్ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రానికి అందిస్తుందని, పిల్లలకి విద్యాబోధనతో పాటు, పౌష్టికాహారం కూడా అందించడం జరుగుతుందనీ, పిల్లలకి అందించే విద్య బోధనగురుంచి అంగన్వాడీ కేంద్రానికి ప్రైవేటు కి తేడా చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. పిల్లల్ని గవర్నమెంట్ అంగన్వాడి స్కూలుకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రజిత, ఆయా అరుణ, ఎస్ హెచ్ జి లీడర్ కొమురమ్మ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పథకం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

భీమారం ఏప్రిల్ 4 (ప్రజా కలం ప్రతినిధి)



రంగాపూర్ గ్రామంలో . రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణి ప్రారంభించరూ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు. పేదోడి కంచం లో సన్న బియ్యం ఉండాలని ప్రభుత్వం తీసుక వచ్చిన పథకం నిరుపేదలకు వరంగా మారిందని అన్నారు ఈ సందర్భంగా వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్.కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నిజమోద్దీన్, సీనియర్ నాయకులు పెద్ది రాజాం, ప్రమోద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

శనివారం, ఏప్రిల్ 05, 2025




## వంతెన మరమ్మతు పనులను పరిశీలించిన మాజీమంత్రి



రాయికల్ ఏప్రిల్ 04 (ప్రజా కలం ప్రతినిధి )

రాయికల్ మండలం లోని మైతాపూర్ నుండి జోగిని పల్లి రోడ్ లోని వంతెన మరమ్మతుల పనులను శుక్రవారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే పనులను పూర్తి చేయిస్తానని తెలిపారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుర్రం మహేందర్ తలారి రాజేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

### మంత్రి సీతక్క - నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తాం

### - వర్షాల వల్ల తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది





ములుగు జిల్లా ఏప్రిల్ 04 (ప్రజాకలం ప్రతినిధి) గోవిందరావుపేట మండలంలోని అమృతండా, లక్ష్మిపూర్, కర్లపల్లి మరియు చంద్రుతండా గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన పంటపొలాలను తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు సీతక్క పరిశీలించి అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వర్షానికి కోతకు వచ్చిన వరి ధాన్యం రాలిపోయి నీటి పాలు అయింది అని వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. అలాగే వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు ఫోన్ చేసి జరిగిన పంట నష్టాన్ని వివరించి నష్టపరిహారం ఇవ్వాలని కోరగా తక్షణమే మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కూడా నష్ట పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. అకాల వర్షం వలన గోవిందరావుపేట మండలంలోని నీటిపాలు అయిన పంట పొలాలను పరిశీలించి ప్రభుత్వం మరియుకాంగ్రెస్ పార్టీ రైతులందరికీ అండగా ఉంటుంది అని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తామని, తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, టీపీసీసీ సభ్యులు మరియు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాది రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ మరియు తదితర మండల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

## కెవైసి ల పేరుతో గ్యాస్ ఏజెన్సీల దోపిడీ

### పట్టించుకోని అధికారులు - టిజెఎస్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి

బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 4:

జగిత్యాల జిల్లాలో వంట గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్న కొందరు ఏజెన్సీల వారు కెవైసి, ఇతరత్రా కారణాల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గ్యాస్ ఏజెన్సీల వారు కెవైసీ, కొత్త పాస్ బుక్ ల పేరుతో, సిలిండర్లు ఇంటికి సప్లై చేసే రవాణా ఖర్చుల పేరుతో విచ్చల విడిగా దోపిడీ చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఇంటికి గ్యాస్ బుడ్డి సరఫరా చేసినందుకు పట్టణ ప్రాంతాలలో రూ.20 నుండి 30 వరకు, గ్రామీణ ప్రాంతాలలో రూ.50 కి పైగా అధికంగా దోచుకోవడం జరుగుతుందన్నారు. ఇంత దోపిడీ జరిగినా సంబంధిత అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. కొన్ని గ్యాస్ ఏజెన్సీల వారు ప్రత్యేకంగా పని గట్టుకొని ప్రత్యేక టెలికాలర్స్ ను ఏర్పాటు చేసుకొని ఫోన్ కాల్స్ చేయించి వారి ఏజెన్సీ కార్యాలయాలకే వినియోగదారులను పిలిపించుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కెవైసి పేరుతో రూ.150 నుండి 200 వరకు, రబ్బర్ ట్యూబ్ మార్చిడి పేరుతో రూ.500 వరకు, ఇంటికి వచ్చి గ్యాస్ సిలిండర్, రెగ్యులేటర్ చెక్ చేయకున్నా చేసినట్లు ఆఫీసుల్లోనే ఫామ్స్ నింపుకొని సర్వీస్ చార్జీల పేరుతో మరింత దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. కొత్త డొమెస్టిక్ గ్యాస్ కస్టమర్ కార్డుల పేరుతో కూడా అదనంగా రూ.150 నుండి 200 వరకు వినియోగ దారుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని తనతో పలువురు బాధితులు వాపోయినట్లు చుక్క గంగారెడ్డి వివరించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ దోపిడీని అరికట్టాలని, దోపిడీకి గురైన వినియోగ దారులకు తిరిగి డబ్బులు ఇప్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో బాధిత ప్రజల పక్షాన న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. వంట గ్యాస్ వినియోగ దారులు ఎవరైనా ఇలాంటి దోపిడీకి ఫోన్ కాల్స్ కు గురైతే స్థానిక తహసీల్దార్ లకు, ఆర్డీవో లకు, జిల్లా కలెక్టర్ కు లేదా 1906 టోల్ ఫ్రీ, 18002333555 నంబర్ లకు కూడా పిర్యాదు చేయవచ్చునని చుక్క గంగారెడ్డి సూచించారు.



## దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన విద్యుత్ ఉద్యోగులు

### - దివ్యాంగుల కేంద్రానికి ప్రతినెల విద్యుత్ శాఖ చేయూత

పెద్దపల్లి,ఏప్రిల్ 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లిలోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పునరావాస మరియు వృత్తి విద్యా శిక్షణా కేంద్రానికి విద్యుత్ శాఖ ఉద్యోగులు అండగా నిలుస్తున్నారు. ప్రతి నెలా వారు తమవంతుగా రూ.20 వేల విరాళం అందిస్తున్నారు.ఈ సహాయానికి స్ఫూర్తి కేంద్రంలోని విద్యార్థులు,సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. మానవత్వంతో ముందుకు వచ్చిన విద్యుత్ ఉద్యోగుల సేవలను కేంద్రం ప్రశంసించింది.కేంద్రం నిర్వాహకులు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల ఈ సహాయం మాలాంటి సంస్థలకు ఎంతో అవసరమని,ఈ విరాళం ద్వారా విద్యార్థులకు అవసరమైన మందులు,ఆహారం,ఇతర వస్తువులను సమకూర్చగలుగుతున్నామన్నారు.వారి ఈ మంచి మనస్సును ఎప్పటికీ మరచిపోలేము అని అన్నారు.సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.మాధవ రావు మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకు మావంతు సహాయం చేయడం మాకు సంతోషాన్ని కలిగిస్తుందన్నారు.భవిష్యత్తులో కూడా మా సహాయాన్ని కొనసాగిస్తామని చెప్పారు.స్ఫూర్తి కేంద్రంలోని విద్యార్థులు కూడావిద్యుత్ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతూతమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు కర్మాటి వరుణ్ రెడ్డి,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.




## లక్ష్యంతో చదివితే ఉజ్వల భవిష్యత్తు

### చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలి - ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్



సుల్తానాబాద్,ఏప్రిల్ 04:(ప్రజాకాలం జిల్లా ప్రతినిధి)

లక్ష్యంతో చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపాల్ కృష్ణప్రియ లు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని స్వప్న కాలనీ పాఠశాలలో తేజస్ పేరుతో నిర్వహించిన వార్షికోత్సవ సమావేశంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం పాఠశాల వ్యవస్థాపకులు కీర్తిశేషులు మాటేంటి గట్టయ్య చిత్రపటాలకు జ్యోతి ప్రజ్వల చేసిన అనంతరం.మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా తీర్చిదిద్దుతుందని విద్యార్థులు విద్యా బుద్ధులతో పాటు క్రీడాల రంగాలలో రాణిస్తున్నారని జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చే విధంగా క్రీడాకారులను తీర్చి దిద్దుతున్నామని అంతేకాకుండా సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ప్రతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యార్థులకు చిన్నతనం నుండే పండుగల పై అవగాహన కల్పిస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు.విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరుకునే విధంగా తమ పాఠశాల ఎప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. ప్రస్తుత ప్రపంచంలో విద్యార్థులు సెల్ ఫోన్ కు బానిసలుగా మారుతున్నారని సెల్ ఫోన్ ను ఎంత దూరం ఉంచితే అంత మంచి భవిష్యత్తు లభిస్తుందని అన్నారు.అనంతరం తమ విద్యార్థులు సాధించిన విజయాలను చదివి వినిపించారు.వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులను అందించారు. పాఠశాలలో విద్యార్థులు నేర్పుతున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సైతం మెమోటోలను అందించి సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృత కార్యక్రమాలు ఉరూతలు దించాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం జిఎం హెచ్.ఆర్.డి గా రఘుపతి..



గోదావరిఖని, ఏప్రిల్ 04 (ప్రజా కలం ప్రతినిధి)

నూతనంగా జిఎం (హెచ్.అర్.డి) కొత్తగూడెం గా పదవి బాధ్యతలు చేపట్టిన జి. రఘుపతి ని ఆర్జి.1 జిఎం డి. లలిత్ కుమార్, అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జిఎం మాట్లాడుతూ.. కీలకమైన జిఎం హెచ్అర్.డి గా పదవి బాధ్యతలు చేపట్టటం ఆనందంగా ఉందని జిఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డీజీఎం ఫైనాన్స్ ధన లక్ష్మీబాయి, జివిటీసీ మేనేజర్ డినేల్ కుమార్, శ్రావణ్ కుమార్, దాసరి శ్రీనివాస్, వీరారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అందరి సహకారం వల్లే అవార్డు

### - మున్సిపల్ కమిషనర్ మోహన్

### - మున్సిపల్ కమిషనర్ కు ఘన సన్మానం

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 04 (ప్రజాకలం) :పట్టణ ప్రజలతో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది సహకారంతోనే మున్సిపాలిటీకి అవార్డు



వచ్చిందని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం యొక్క ఆస్తి పన్ను వసూలు లో 88.83 శాతం ఆస్తి పన్ను వసూలు చేసి గౌరవ కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీదేవి చేతుల మీదుగా అవార్డ్ అందుకున్న మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ ను శుక్రవారం మున్సిపల్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రెవెన్యూ కలెక్షన్ టీం మెంబెర్స్ ని అభినందిస్తూ పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించడం వలన మెట్ పల్లి మున్సిపాలిటీకి అవార్డు లభించిందని వెల్లడించారు.బిల్ కలెక్టర్లు పన్నులు వసూలు చేసి రాష్ట్ర స్థాయిలో మెట్ పల్లి మున్సిపాలిటీ ప్రత్యేకత చాటారని సిబ్బందిని కొనియాడారు. రాబోవు రోజుల్లో ఇలాగే పనిచేసి ముందంజలో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి, రెవెన్యూ ఆఫీసర్ మీర్జా అజ్మతుల్లా బెగ్, ఆర్. ఐ లు అక్షయ్, రాజేందర్, జె ఏ ఓ రమేశ్, ఇంచార్జీ శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, సీనియర్ అసిస్టెంట్ లు, బిల్ కలెక్టర్లు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ లో గర్భిణీలకు శ్రీమంతం



మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 04 (ప్రజాకలం):పట్టణంలోని 12వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహ్మద్ షాఖీర్ సిద్ధికి పాల్గొని గర్భిణీలకు ఫలహారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీల ఆరోగ్యం కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ప్రతిభ, టీచర్ గంగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేసేది కేంద్ర ప్రభుత్వమే

రాయికల్ ఏప్రిల్ 04 (ప్రజా కలం ప్రతినిధి)

రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో రేషన్ షాపుల వద్ద ప్రజలకు ఉచిత రేషన్ విషయంలో అవగాహన కల్పిస్తూ తెలంగాణతో సహా దేశవ్యాప్తంగా ఉన్న పేదలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తోందని బీజేపీ నాయకులు అన్నారు. భారత ఆహార భద్రత చట్టం ప్రకారం నిరుపేదలకు పదివేల కోట్ల సబ్సిడీ ఇచ్చి ఉచితంగా కేంద్రం బియ్యం పంపిణీ చేస్తే అది రాష్ట్ర ప్రభుత్వ గొప్ప అని చెప్పుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. పేదలకు ఇస్తున్న ప్రతి కిలో బియ్యం మీద కేంద్రం రూ. 40 ఖర్చుచేస్తుందని, ప్రతి ఆరు కిలోలలో అయిదు కిలోలు కేంద్రప్రభుత్వం ఇస్తే కిలో బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తూ మొత్తం మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ వాళ్లు చెప్పడం సిగ్గు చేటు అని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అన్నవేని వేణు, ప్రధానకార్యదర్శి తిప్పిరెడ్డి రాజశేఖర్, ప్యాక్స్ ఛైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి, బూత్ అధ్యక్షులు బొడ్డుపెల్లి జగన్, బందెల నర్సారెడ్డి, నాయకులు సంకోజీ మహేష్, కొమ్ముల వెంకట్ రెడ్డి, మంగళారపు రాము, మంత్రి కొమురయ్య, ముడాపెల్లి రాజు, కట్కం రంజిత్, కామని చంద్ర ప్రకాష్, బేరిగేడి సిద్దు, రౌట్ల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాకలం
◆ ఉమ్మడి కరీంనగర్ ◆
శనివారం, ఏప్రిల్ 05, 2025
కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి



## వ్యవసాయ విస్తీర్ణ అధికారికి ఘన సన్మానం..




ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 4 : మండలంలోని డబ్బా గ్రామానికి నూతనంగా వచ్చిన వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయి కృపాకు డబ్బా గ్రామ రైతులు ఘనంగా స్వాగతించి ఘన సన్మానాన్ని చేశారు. నూతనంగా వ్యవసాయ విస్తీర్ణ అధికారిగా డబ్బా గ్రామానికి రావడంతో రైతులు మర్యాదపూర్వకంగా స్వాగతించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినోద్ సాగర్ లు అవగాహన కల్పించారు. సన్మానించిన వారిలో మాజీ సర్పంచులు పుప్పాల నర్సయ్య, లింగంపల్లి గంగాధర్, డబ్బా మాజీ ఉప సర్పంచ్ భూస రాజేశ్వర్, డబ్బా గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ జానశంకర్, కోటి అరుణ్, గోపి రాజేందర్, రాదే అశోక్, ఒల్లాలపు దేవన్న, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే విజయరమణ రావు**



పెద్దపల్లి,ఏప్రిల్ 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మండలంలోని పలు గ్రామాల్లో ఉగాది నుండి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని పాలితం,కాసులపల్లి, అప్పన్నపేట,అందుగులపల్లి,రాఘవపూర్, రంగాపూర్,గౌరెడ్డిపేట,గుర్రాంపల్లి గ్రామాల్లో శుక్రవారం రేషన్ దుకాణాల్లో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,ప్రతి నెల తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.రైతులకు బోనస్ చెల్లించామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజయ్య,ఇతర అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పొడగింపు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ఆఫ్ లైన్ లో ఎంపిడిఓ లేదా మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి**

**- రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల పై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి,ఏప్రిల్ 04:(ప్రజాకలం ప్రతినిధి)రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తులను ఆఫ్ లైన్ లో సంబంధిత మండల పరిషత్ కార్యాలయం లేదా మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని,ఈ కార్యాలయాల్లో ప్రజాపాలన కౌంటర్ నందు దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఈబీసీ,మైనారిటీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ ద్వారా 100 శాతం సబ్సిడీ పై 50 వేల యూనిట్,90 శాతం సబ్సిడీ పై లక్ష రూపాయల యూనిట్,80 శాతం సబ్సిడీతో 2 లక్షల రూపాయల యూనిట్,70 శాతం సబ్సిడీతో 4 లక్షల వరకు యూనిట్ యువకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తుందని అన్నారు.చిన్న నీటిపారుదల రంగంలో యూనిట్ ఏర్పాటు చేసుకునే వారికి 100 శాతం సబ్సిడీ,దుర్బల సమూహాలకు లక్ష రూపాయల వరకు 90 చదువు సబ్సిడీ ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి 1,50,000 రూపాయల లోపు,పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని,తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తుదారుని పేరు లేని పక్షంలో మాత్రమే ఆదాయం సర్టిఫికెట్ సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.రాజీవ్ యువ వికాస పథకానికి అభ్యర్థుల వయసు 21 నుంచి 55 మధ్యలో ఉండాలని,వ్యవసాయ అనుబంధ రంగాల యూనిట్ల ఏర్పాటు దారులకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 5 సంవత్సరాలకు కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ఉపాధి పథకం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు,రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం,కుల ధ్రువీకరణ పత్రం,రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్,వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం,దివ్యాంగులు సైతం సర్టిఫికెట్లు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో,తో పాటు ఆన్ లైన్ పోర్టల్ లేదా ఆఫ్ లైన్లో దరఖాస్తు చేయాలని అన్నారు.లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు దారి చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్,వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని ఆసక్తిగల యువకులు నిర్ణీత గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బుగ్గారం పట్టణ నూతన ముస్లిం కమిటీ ఏకగ్రీవం

**- అధ్యక్షులుగా ఎండి అబ్దుల్ రహమాన్**



బుగ్గారం ప్రజకలం ప్రతినిధి ఏప్రిల్ 4: బుగ్గారం పట్టణ నూతన ముస్లిం కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా మహమ్మద్ రహమాన్, ఉపాధ్యక్షునిగా ఎండి ముజ్జు, ప్రధాన కార్యదర్శిగా ఎండి ఫైజాన్,క్యాషియర్ గా ఎండి మున్వర్ షరీఫ్, కార్యదర్శులుగా ఎండి బాబర్, ఎండి యాసీన్, కార్యవర్గ సభ్యులుగా ఎండి రఫీక్,ఎస్.కె జుబేర్,ఎండి అక్రమ్,ఎండి అజ్జు, ఎస్.కె కలీంలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండి అక్బర్ షరీఫ్, రహమాన్, ఇస్మాయిల్, జలీల్, రహమాన్,హైమాద్, జాఫర్, ముబీన్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ఏప్రిల్ 04:(ప్రజాకలం ప్రతినిధి)ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మంథని మండలం దుబ్బ పల్లి గ్రామ శివారులో సర్వే నెంబర్ 173 లో ఉన్న 10 ఎకరాల ప్రభుత్వ భూమిలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేయడం జరిగిందని,ఏప్రిల్ 3న ఆవునూరు భాను చందర్ ప్రభుత్వ భూమిలో ఉన్న పల్లె ప్రకృతి వనంలో 4 ఎకరాల స్థలంలో చెట్లను కొట్టివేసి చదును చేసి పొలం గట్టు వేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.మంథని మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ ఫిర్యాదు పై పోలీసులు సంబంధిత భాను చందర్ పై బిఎన్ఎస్ సెక్షన్ 324(4),329(3) & సెక్షన్ 3 ఆఫ్ పిడిపిపి యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ బుక్ చేయడం జరిగిందని,ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి చేయాలని చూస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## బెట్టింగ్ యాప్స్ వలలో యువత

**- ఉమ్మడి జిల్లాలో జీవితాలను నాశనం చేస్తున్న 'దందా'**

**- సమిధలుగా మారుతున్న పేద, మధ్య తరగతి కుటుంబాలు**

**- గుట్టుగా సాగుతున్న ఐపీఎల్ బెట్టింగ్ వ్యవహారంపై కానరాని నిఘా..!**




మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 5 (ప్రజాకలం) : ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బెట్టింగ్ యాప్‌లను ఆశ్రయించి యువత బలవుతున్నారు. చిన్నపాటి ఆశతో బెట్టింగ్‌లో వేలు పెట్టి శరీరాన్ని దహించుకుంటున్నారు. అనేక మంది కంటికి కనిపించకుండా బెట్టింగ్ వలలో చిక్కి విలవిల్లాడుతున్నారు. ఇంట్లో వారికి తెలియకుండా అప్పులు చేసి వాటిని తీర్చలేక సతమతమవుతున్నారు. చేసిన అప్పులను తీర్చడం కోసం దొడ్డి దారిలో లోన్ యాప్‌లను ఆశ్రయించి మరింతగా నష్టాల ఊబిలోకి చిక్కుకుపోతున్నారు. ఐపీఎల్ సీజన్‌లో బెట్టింగ్ దందా మరోసారి బుసలు కొడుతున్నది. పోలీసులకు చిక్కకుండా కొందరు బెట్టింగ్‌లో దర్జాగా సంపాదిస్తున్నారు. సామాన్య యువతను రోడ్డున పడేస్తున్నారు.

**- ఓ వైపు యాప్‌లు, మరోవైపు ఐపీఎల్..**

కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా 'బెట్టింగ్'పై చర్చ నడుస్తున్నది. నిత్యం ఏదో ఒకచోట బెట్టింగ్‌లో తీవ్ర నష్టాలపాలవుతుండడం దీంతో ఆత్మహత్యలకు పాల్పడడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఓ వైపు బెట్టింగ్ యాప్‌లు, మరోవైపు ఐపీఎల్ బెట్టింగ్ వ్యవహారం వెరసి యువత జీవితాలను నాశనం చేస్తున్నాయి. ఈ ఊబిలో అడుగు బెడితే చాలు జీవితాలు సర్వనాశనమవుతున్నాయి. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బుల సంపాదించాలనే దురాశతో యువత అక్రమ మార్గం ఎంచుకుంటున్నది. తీరా జరగాల్సిన నష్టం జరిగిపోవడంతో చేసేదేమీలేక, ఇంట్లో వారికి చెప్పుకోలేక తనువు చాలించుకుంటున్నారు. కండ్ల ముందే అనేక మంది ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు కనిపిస్తున్నా, మార్పు కనిపించడం లేదు.

**- టాస్ నుంచి మొదలుకొని...**

టాస్ నుంచి మొదలుకొని స్కోర్, జట్టు గెలుపు, ఓటములపై స్కోర్ చివరి నంబర్ ఇలా పలు రకాల్లో రూ.వంద నుంచి రూ.10వేల వరకు పందెం వేస్తున్నారు. గతంలో పందెం కోసం ప్రత్యేకంగా గదులు, లాడ్జిలను అద్దెకు తీసుకుని, అందులో టీవీతో పాటు ఇతర సదుపాయాలను ఏర్పాటు చేసుకునేవారు. ప్రస్తుతం మొబైల్ ఫోన్‌లోనే నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఆయా పట్టణాల్లో శివారు ప్రాంతాల్లో ఉన్న గదుల్లో మకాం వేసి తంతును కొనసాగిస్తున్నారు. హోటళ్లలోనూ ఎవరికీ అనుమానం రాకుండా రూమ్‌లను అద్దెకు తీసుకుని రెండు, మూడు రోజులకోసారి హోటళ్లను మార్చుకుంటూ బెట్టింగ్‌లను నిర్వహిస్తున్న ముఠాలు కూడా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**బెట్టింగ్‌లో చిక్కితే భవిష్యత్తు అంధకారమే..**

**- కిరణ్ కుమార్, మెట్ పల్లి ఎస్సై, జగిత్యాల జిల్లా**




ఈజీ మనీకి అలవాటు పడి చెడు మార్గాన్ని ఎంచుకోవద్దు. యువత సన్మార్గంలో నడవాలి. బెట్టింగ్‌లో పట్టుబడితే భవిష్యత్తు అంధకారం అవుతుంది. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు. మా రికార్డుల్లో పేరు, చిరునామా ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగం వచ్చినా, విదేశాలకు వెళ్లాల్సి వస్తే ఇబ్బందులు తప్పవు. బెట్టింగ్ ఆడుతూ లేదా నిర్వహిస్తూ పట్టుపడితే కఠిన చర్యలు తప్పవు. చక్కగా చదువుకుని తల్లిదండ్రులకు పేరు తెచ్చే విధంగా ఉద్యోగాలు సాధించాలి. ఇలాంటి వ్యవహారాల్లో తల దూర్చవద్దని కోరుతున్నాము.

## అందమైన చేతిరాతతోనే ప్రత్యేక గుర్తింపు

**- అంతర్జాతీయ చేతిరాతనిపుణుడు దిడ్డి సతీష్**

కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 04:(ప్రజాకలం ప్రతినిధి)అందమైన చేతిరాతతోనే పాఠశాల పిల్లలకు ప్రత్యేక గుర్తింపు వస్తుందని,అందువల్ల పిల్లలు చక్కని చేతిరాతను నేర్చుకోవాలని అంతర్జాతీయ చేతిరాత నిపుణుడు ఇంటర్నేషనల్ కాలిగ్రాఫర్ దిడ్డి సతీష్ అన్నారు.శుక్రవారం ఆయన పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన "వారానికో వక్త" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సతీష్ "మంచి చేతిరాతను రాయడం ఎలా"? అనే అంశంపై మాట్లాడుతూ బాల్యం నుంచి పిల్లలు చక్కటి దస్తూరిని నేర్చుకోవడం వల్ల వివిధ పరీక్షల్లో అధిక మార్కులు పొందే అవకాశముందని,ఇది ఏకాగ్రతతో అభ్యాసం చేయడం ద్వారా వస్తుందన్నారు.పాఠశాల పిల్లలు పరిశీలన,పట్టుదల, ఏకాగ్రతతో పాటు సృజనాత్మకతను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ సందర్భంగా సతీష్ పాఠశాల పిల్లలకు చేతరాతలో మెలకువలను నేర్పించారు. ఆంగ్ల భాషాక్షరాలు,పదాలను ఎలా రాయాలో తాను రాసి చూపించారు.తర్వాత పిల్లల చేత రాయించారు.ఉత్తమంగా రాసిన ఐదుగురు విద్యార్థినీ,విద్యార్థులకు బహుమతులను అందజేశారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు,గుణాత్మక విద్యతోపాటు పిల్లల మానసిక,శారీరక వికాసానికి తోడ్పడే వివిధ వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య,కాలిగ్రాఫర్ దిడ్డి సతీష్,ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్,కొంకటి శ్రీవాణి,పిల్లలు,తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.




## ఏటిసి సెంటర్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ఐటిఐ ప్రాంగణంలో ఏటీసీ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి,ఏప్రిల్ 04:(ప్రజాకలం ప్రతినిధి)పెద్దపల్లి ఐటిఐ సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐటిఐ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 6 ట్రేడ్ లతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఏటిసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ భవన నిర్మాణం,పరికరాల అమరిక పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఐటీఐ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,ఐటిఐ వైస్ ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతం చేసిన వైద్య బృందానికి అభినందనలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి,ఏప్రిల్ 04:(ప్రజాకలం ప్రతినిధి)

ట్విన్స్ డెలివరి ఆపరేషన్ వంటి అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గల మాతా శిశు సంరక్షణ కేంద్రం ఎం సి హెచ్,లో వరుసగా అరుదైన శస్త్ర చికిత్సలు కొనసాగుతున్నాయని,రెండు రోజుల క్రితం క్రిటికల్ కేర్ ఆపరేషన్ చేయగా,తాజాగా గురువారం రాత్రి మరో ట్విన్స్ డెలివరీ ఆపరేషన్ ను వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేసిందని అన్నారు.పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామానికి చెందిన అరికిళ్ల మేఘన గర్భిణిగా ఎం సి హెచ్ లో ఆరోగ్య పరీక్షలు పూర్తి చేసుకుని మొదటి కాన్పు కోసం బుధవారం పెద్దపల్లి ఎంసిహెచ్ లో చేరిందని,గర్భంలో ట్విన్స్ ఉండటంతో వైద్యులు పాపల ఊపిరితిత్తుల పరిణతి కోసం చికిత్సను అందించారు.గురువారం సాయంత్రం నుంచి మేఘనకు పెయిన్స్ రావడంతో అప్రమత్తమైన వైద్య బృందం ఆమె డెలివరీ కోసం ఏర్పాట్లు చేశారు.గర్భంలో ట్విన్స్ ఉండటంతో రక్తస్రావం ఎక్కువ జరిగే అవకాశం ఉండటంతో ప్రత్యేక జాగ్రత్తలతో ఆమెకు ప్రసవం చేశారు.దీంతో మేఘనకు సుఖ ప్రసవం జరిగి ఒక మగ పాప,ఆడ పాప కు జన్మనిచ్చింది.చిన్నారులకు పిల్లల డాక్టర్ వైద్య పరీక్షలు నిర్వహించి తల్లి ఒడిలోకి చేర్చారు.ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రిటికల్ కేర్ వైద్య సేవలు అందించిన వైద్యులు డా. ప్రియాంక,డా.కృష్ణవేణి,డా.సంధ్య లను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,డి సి హెచ్ ఎస్ కొండ శ్రీధర్ లు ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా ప్రజలు హై రిస్క్ క్రిటికల్ సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని డిసిహెచ్ఎస్ శ్రీధర్ కోరారు.జిల్లా ఆసుపత్రిలో,ఎం సి హెచ్ లో ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు.ప్రతి గర్భిణీకి 2డి ఈకో తో పాటుగా ప్రతి ఆర్గాన్ ని పరీక్షించే టిఫా స్కాన్లను అందుబాటులో కి తీసుకు వచ్చామని,అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## తాటి చెట్టు పై నుండి పడిన గీతా కార్మికునికి తీవ్ర గాయాలు

**- కరీంనగర్ హాసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు**

ఎండపల్లి, మార్చి 04 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గొడిశెలపేట గ్రామానికి చెందిన మేరుగు సత్తయ్య వయస్సు (50) సంవత్సరాలు అను వ్యక్తి రోజు వారి పనిలో భాగంగా తాడి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు మోకు జారీ క్రింద పడటంతో నడుము భాగం లో తీవ్ర గాయాలయ్యాయి తోటి గౌడ్ అన్నలు ఇట్టి విషయాన్ని కుటుంబ సభ్యులకు చేరవేయడం తో కుటుంబ సభ్యులు కులస్తులు వెంటనే హుటహుటిన కరీంనగర్ హాసుపత్రికి తరలించారు. తాటి చెట్టు పై నుండి పడిన వ్యక్తిని ప్రభుత్వం పరంగా ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరుతున్నారు.



## అక్షర ఉన్నత పాఠశాల లో 19వ వార్షికోత్సవ వేడుకలు




ఎండపల్లి, ఏప్రిల్ 04 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లోని రాజారాంపల్లి గ్రామంలో గల అక్షర ఉన్నత పాఠశాల లో 19 వ వార్షికోత్సవ వేడుకలు కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అక్షర ఉన్నత పాఠశాల ఉత్తర ప్రత్యుత్తరాల నిర్వాహకుడు ఎల్లాల ఆశి రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఎల్లాల అనంత రెడ్డి, మంగ, జ్యోతి, లత యాజమాన్యం, నిర్వాహకులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కరువు భత్యాలు వెంటనే చెల్లించాలి



ఎండపల్లి, ఏప్రిల్ 04 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల కేంద్రం లో ప్రగతిశీల ఉపాధ్యాయ సంఘం పిఆర్టియుటి ఎస్ ఎండపల్లి మండల పాలక సంస్థ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశం లో పి.ఆర్.టి.యు.టి ఎస్ జగిత్యాల జిల్లా ఉ పాధ్యక్షుడు మామిడి సంతోష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుంచి నేటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వరకు అపరిష్కృతంగా గల (కరువు భత్యం) పెరిగిన ధరలకు అను గుణంగా చెల్లించాల్సిన (డి.ఏ) లను వెంటనే చెల్లించాలని (సిపిఎస్) నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి (ఓపిఎస్) పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధ రించాలని అదే విధంగా సాధ్యమైన నంత త్వరగా ఉద్యోగ ఉపాధ్యా యులకు పిఆర్సీ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పి ఆర్.టి.యు.టి.ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మ రవి, జోగం శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల సాధనకై పి.ఆర్.టి.యు. టి.ఎస్ ఉపాధ్యాయ సంఘం ఎప్పుడూ ముందుంటుందన్నారు ఈ సమా వేశంలో పి.ఆర్.టి.యు.టి.ఎస్ జగిత్యాల జిల్లా కార్యదర్శులు బి ధర్మేందర్, ఆర్ సంతోష్, ఉపాధ్యాయులు వెంకట్రాం, శేఖరయ్య, శ్రీనివాస్, జగన్నాథ రావు, ఆంజనేయులు చోటే మియా పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ నిర్మాణంతో నిరంతర విద్యుత్ సరఫరా

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- నేలకొండపల్లి మండలం అనంతనగర్ గ్రామంలో 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రం పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



పాలేరు ఏప్రిల్ 04( ప్రజా కలం న్యూస్ ) సబ్ స్టేషన్ నిర్మాణంతో నిరంతర విద్యుత్ సరఫరా బలోపేతం అవుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి అనంతనగర్ లో 2 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్ర పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు, గృహ అవసరాలకు పారిశ్రామిక అవసరాలకు నాణ్యమైన విద్యుత్ తో పాటు, ఎటువంటి కరెంట్ కోతలు లేకుండా ఉండేందుకు సబ్ స్టేషన్ లను మంజూరు చేసినట్లు అన్నారు. రాబోయే కొద్ది రోజుల్లోనే ఈ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేసుకుని ప్రారంభించుకుంటామని మంత్రి తెలిపారు. రాష్ట్రం అప్పులలో ఉన్నప్పటికీ ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని, పేదల కన్నీళ్ళు తుడిచేందుకు పని చేస్తున్నామని అన్నారు. యాసంగిలో పండించిన సన్న వడ్లకు కూడా వానాకాలం లాగా క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు. శ్రీరామ నవమి తర్వాత ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని, మొదటి దశలో బహు పేదలు నిర్మాణం చేసుకొని ఆ పథకాన్ని విజయవంతం చేయాలని కోరారు. రేషన్ కార్డుదారులకు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, త్వరలో తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిఇ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ ఈ. శ్రీనివాస చారి, విద్యుత్ శాఖ డిఇ లు సిహెచ్. నాగేశ్వరరావు, హీరాలాల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం

- కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజన మత్స్యకారులకు వలలు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



పాలేరు ఏప్రిల్ 04( ప్రజా కలం న్యూస్)

మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి లోని తన క్యాంపు కార్యాలయంలో గిరిజన మత్స్యకారులకు వలలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, న్యూ ఢిల్లీ ఆర్థిక సహాయంతో, ఖమ్మం జిల్లా మత్స్యకార గిరిజనుల అభివృద్ధి కొరకు పాలేరు మత్స్య పరిశోధన స్థానంలో 3 రోజుల శిక్షణ తో పాటు, వారి ఆర్థిక అభివృద్ధి, చేపల పట్టుబడి కోసం వలలు తదితర సామాగ్రి కలిపి ఒక్కొక్కరికి 8 వేల 500 రూపాయల విలువ చేసే సామాగ్రి చొప్పున 50 మంది గిరిజన మత్స్యకారులకు మంత్రి అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అన్ని రకాలుగా అండదండలుగా ఉంటుందని అన్నారు. దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు అందజేశారు. దివ్యాంగ సోదరులకు గతంలోనే మూడు చక్రాల వాహనాలు పంపిణీ చేశామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని రాష్ట్రంలోని దివ్యాంగులందరికీ వాహనాలు భవిష్యత్తులో అందిస్తుందని అన్నారు. అనంతరం కూసుమంచిలో 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిఇ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ ఈ. శ్రీనివాస చారి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, విద్యుత్ శాఖ డిఇ లు సిహెచ్. నాగేశ్వరరావు, హీరాలాల్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందేలా చర్యలు

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ - ఒక వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం సరఫరా
- సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్

ధర్మారం,ఏప్రిల్ 04:(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)పేదలకు సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందేలా చర్యలు చేపట్టామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.శుక్రవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం మండలంలోని కటికెనపల్లి,మేడారం గ్రామాలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పర్యటించి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భం గా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, నూతనంగా ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం ప్రజలంతా మంచి భోజనం చేయాలనే సంకల్పంతో సన్న బియ్యం సరఫరా ప్రారంభించడం జరిగిందని,ఒక వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నామని అన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి అనేక పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.నూతన రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలోనే మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.మేడారం గ్రామంలో అవసరమైన రోడ్డు,డ్రైయిన్ వంటి మౌలిక వస్తువులు కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు.పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందే విధంగా తాను స్వయంగా బాధ్యత తీసుకుంటున్నానని ప్రభుత్వ విప్ తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రేషన్ షాపులలో తెల్ల



కార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ధర్మారం మండలంలో 2 వేల 300 మంది రైతులకు వానాకాలంలో 7 కోట్ల బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని,ప్రస్తుత యాసంగి సీజన్ లోను అదే విధంగా ఎటువంటి కోతలు లేకుండా బోనస్ చెల్లించి సన్న వడ్లు కొనుగోలు చేస్తామని అన్నారు.ధర్మారం మండలంలో 36 వేల సిలిండర్ లను 500 రూపాయలకే రూ.7 కోట్ల సబ్సిడీ భరించి సరఫరా చేసామని అన్నారు.నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఎక్కడ క్వాంటిటీ లో తేడా రాకుండా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులు,రేషన్ డీలర్లను ఆదేశించారు.ప్రజల కూడా ప్రభుత్వ అందిస్తున్న సందర్భంగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్,జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్,తహసిల్దార్ వకీల్,సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ జై బాపు జై సంవిదాన్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి రియాజ్

- మ్యూజియంతో పాటు గ్రంథాలయం ఏర్పాటుకు ప్రభుత్వంతో మాట్లాడుతానన్న రియాజ్
- రూపాయిని ప్రపంచానికి పరిచయం చేయించిన గడ్డకు రూపాయిని కూడా ఖర్చు చేయని గత ప్రభుత్వాలు



ఎండపల్లి, ఏప్రిల్ 04 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం తహసి ల్దార్ కార్యా లయం నుండి శుక్రవారం రోజున జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఎండపల్లి మండల కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి రాష్ట్ర గ్రంథాల య చైర్మన్ ఎండి రియాజ్ తో కలిసి ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎండపల్లి లోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం రాజారాంపల్లి వివేకానంద కూడలి వరకు పాదయాత్రలో పాల్గొనడం జరిగింది రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండి రియాజ్ మాట్లాడుతూ ఉమ్మడి వెల్గటూర్ మండలం లో కోటిలింగాల గ్రామాన్ని ఒకప్పుడు శాతవాహనుల కంటే ముందు పరిపాలించిన వారు రూపాయి నాణెంపై అప్పటి రాజు యొక్క విగ్రహాన్ని ముద్రించిన అప్పటి రాజు ప్రపంచానికి రూపాయిని పరిచయం చేయించిన ఈ గడ్డకు రూపాయిని కూడా ఖర్చు చేయని గత ప్రభుత్వాలు ఇప్పుడు ఎంతో మాట్లాడుతున్నారని కోటిలింగాల కు మ్యూజియంతోపాటు గ్రంథాల యం ఏర్పాటుకు ప్రభుత్వం తో మాట్లాడుతానని వాటి ఏర్పాటుకు నేను కృషి చేస్తానని రాష్ట్ర అధికార ప్రతినిధి రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ఎం డి రియాజ్ తెలిపారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన బైకని కనకయ్య లత కుమార్తె బైకని శరణ్య ఏప్రిల్ 14న మణిపూర్ లో జరగబోయే అండర్ 19 విభాగానికి ఫుట్ బాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర ఫుట్బాల్ టీమ్ కు ప్రాతినిధ్యం వహించుటకు ఎన్నికైన సందర్భంగా బైకని శరణ్య ను రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండి రియాజ్ కి కల్పించగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గ్రంథాలయ చైర్మన్ రియాజ్ ఇద్దరు కలిసి శాలువాతో సత్కరించారు ప్రయా ణ ఖర్చులకు సహాయం అందిస్తామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి పూదరి రమేష్ సోమిశెట్టి రమేష్ సంఘ రమేష్ మంజుల మెరుగు మురళి ఎండి అభి బి హరీష్ శ్రీనివాస్ సత్యనారాయణ రావు గాజుల విజయ్ గెల్లు శ్రీనివాస్ గాజుల లక్ష్మణ్ ఎమ్మార్పీఎస్ ఉ మ్మడి మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం సిఐటియు పోరాటం

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్
- సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ కు సిఐటియు పిలుపు

పెద్దపల్లి,ఏప్రిల్ 04:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

కార్మిక దోపిడీ,సామాజిక అణచివేత,వివక్షల అంతం కోసం పోరాడాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్ పిలుపునిచ్చారు.సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ ను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ శుక్రవారం కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంఘా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్ మాట్లాడుతూ కుల వ్యవస్థ, మత,ప్రాంత,లింగ వివక్ష వంటి సామాజిక రుగ్మతలు కార్మికవర్గ ఐక్యతకు అడ్డుగా ఉన్నాయని అన్నారు.దోపిడీ వర్గాల ప్రయోజనాల కోసం పాలక వర్గాలు ఈ అంశాలను ముందుకు తెస్తున్నాయని,దీంతో కార్మికవర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసి దోపిడీ వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడుకుంటున్నాయని ఆయన అన్నారు.నవమాజంలో అన్ని రకాల దోపిడీ, అణచివేత,వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి,శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి,కార్మికవర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతో సిఐటియు పనిచేస్తోందని తెలిపారు.ఏప్రిల్ 6 నుండి 14 వరకు తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ నిర్వహించాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని,ఈ క్యాంపెయిన్ లో సిఐటియు అనుబంధ సంఘాలన్నీ భాగస్వాములు కావాలని,రాష్ట్ర కార్మికవర్గంలో సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ ను విజయవంతం చేయాలని సిఐటియు పిలుపునిచ్చిందని



పేర్కొన్నారు. ఈ క్యాంపెయిన్ లో భాగంగా,ఏప్రిల్ 6న కార్మికోద్యమ నేత బిటి రణదివే వర్ధంతి, ఏప్రిల్ 10న విమల రణదివే జయంతి,ఏప్రిల్ 11న జ్యోతిరావు పూలే జయంతి,ఏప్రిల్ 14న బి.ఆర్.అంబేద్కర్ జయంతి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని పిలుపునిచ్చిందని తెలిపారు.మండల కేంద్రాల్లో సమకాలీన పరిస్థితుల్లో భారత రాజ్యాంగం అంబేద్కర్ కార్మికవర్గ కర్తవ్యం అనే అంశంపై సదస్సులు,సెమినార్లు నిర్వహించాలని, ఏప్రిల్ 12న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర సెమినార్ ను జయప్రదం చేయాలని,ఏప్రిల్ 13న జిల్లాలో 15 కిలోమీటర్ల బైక్ ర్యాలీలు నిర్వహించాలని, ఏప్రిల్ 8, 9,10 తేదీల్లో కార్మికుల నుండి సామాజిక సంఘీభావ నిధిని వసూలు చేయాలని,ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బొంకూరి సాగర్,నవీన్,సుద్దాల సతీష్, అంబాల చిన్న,బొంకూరు శంకర్,కుక్క అన్వేష్,సలిగంటి రాజేందర్,ఆరేపల్లి నాగేందర్,సలిగంటి రాజేష్,తదితరులు పాల్గొన్నారు.



# దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

పాలేరు ఏప్రిల్ 04( ప్రజాకలం న్యూస్) పాలేరు ఎదులాపురం మున్సిపాలిటీ, శుక్రవారం ఎదులాపురం కి చెందిన వేర్పుల.సంగయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి దశ దిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకి శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్. ఈ కార్యక్రమంలో ఎదులాపురం పురపాలక కాంగ్రెస్ నా౦లు కందుకూరు వెంకట నారాయణ,కళ్లెం.శేష్ రెడ్డి,సురేష్,నవీన్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీలు వద్దిరాజు, సురేష్ రెడ్డిలు ఢిల్లీలో ప్రెస్ మీట్



ఖమ్మం ఏప్రిల్ 04( ప్రజా కలం న్యూస్) వక్ఫ్ సవరణ బిల్లును తాము రాజ్యసభలో వ్యతిరేకించామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రలు చెప్పారు. ముస్లింల మనోభవాలను తమ పార్టీ బీఆర్ఎస్ మొదటి నుంచి గౌరవిస్తున్నదని,ఇక ముందు,ఎప్పటికీ కూడా గౌరవిస్తుందన్నారు. కాంగ్రెస్ అబద్దాలు చెప్పి, అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని వారు విమర్శించారు.ఢిల్లీ తెలంగాణ భవన్ శుక్రవారం మధ్యాహ్నం బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి, రవిచంద్రలు విలేకరులతో మాట్లాడారు. ముస్లింలకు వ్యతిరేకమైన వక్ఫ్ సవరణ బిల్లును బీఆర్ఎస్ రాజ్యసభలో వ్యతిరేకించిందని తెలిపారు. పార్లమెంట్లో బీఆర్ఎస్కు సంఖ్యాబలం తక్కువ ఉన్నప్పటికీ ప్రజల పక్షాన పోరాటంలో ముందడుగులో ఉన్నామన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను బీఆర్ఎస్ ఎప్పటికప్పుడు ఎండగడుతున్నదని సురేష్ రెడ్డి, రవిచంద్రలు వివరించారు.ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలన్నింటిని బీఆర్ఎస్ ఎండగడుతున్నదని చెప్పారు.పార్లమెంటులో తమ పార్టీ సంఖ్యాబలం తక్కువ ఉన్నా కూడా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను మాత్రం వ్యతిరేకిస్తూనే ఉన్నామన్నారు.అబద్దాలతో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ అబద్దాల పునాదులపైనే ప్రభుత్వాన్ని నడుపుతున్నారని విమర్శించారు.ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న బీజేపీని తాము అడుగడుగునా అడ్డుకుంటున్నామన్నారు.వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింలకు మంచిదని వారు ఆలోచన చేసుంటే రంజాన్ పండుగకు ముందే పార్లమెంటులో ప్రవేశపెట్టి రంజాన్ తోఫా అని చెప్పుకునేవారని అభిప్రాయపడ్డారు.

# శ్రీరామనవమికి ముస్తాబైన నారాయణపురం

శ్రీ కోదండ రామస్వామి దేవాలయం..
- 6వ తేదీన ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం..
- హాజరుకానున్న వందలాది మంది భక్తులు..

తల్లాడ ఏప్రిల్ 4 (ప్రజా కలం న్యూస్ ):

శ్రీరామనవమి వేడుకలకు తల్లాడ మండలంలోని నారాయణపురం శ్రీ కోదండ రామస్వామి దేవాలయం ముస్తాబైంది. ఈ సందర్భంగా రామాలయాన్ని అన్ని రంగులతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. దాతల సహకారంతో దేవాలయాన్ని



నూతన అంగులతో ముస్తాబు చేశారు. ఈ దేవాలయాన్ని 1957 సంవత్సరంలో ఆనాడు నారాయణ పురం గ్రామానికి చెందిన రెడ్డెం నారాయణరెడ్డి నిర్మించారు. రెడ్డెం నారాయణరెడ్డి సతీమణి బసవమ్మ కుమారులు రెడ్డెం రామ బసివి రెడ్డి, లక్ష్మారెడ్డి, ఆలయ ధర్మకర్తలుగా పనిచేశారు. ప్రస్తుతం నారాయణరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సతీష్ రెడ్డి ఆలయ ధర్మకర్తలుగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆలయాన్ని ఇరవై ఒక్క లక్షలతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. దేవాలయం చుట్టూ సోలార్ నిర్మాణం, రేకుల షెడ్డు, టైల్స్ ఏర్పాటు చేశారు. దేవాలయానికి రంగురంగుల కలర్లు వేసి నూతన శోభ ఉట్టిపడేలా ఏర్పాట్లు చేశారు. రామాలయంలో దేవతల విగ్రహాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఆలయ పూజారి విఖనస చార్యులు ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 6వ తేదీన శ్రీరామనవమి పర్వదినం కావడంతో ఆలయంలో ఏర్పాట్లను పూర్తి చేశారు. దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీ సీతారాముల కల్యాణాన్ని వీక్షిస్తారు. వందల సంఖ్యలో వచ్చి కల్యాణ ఏర్పాట్లను చేస్తారు. స్వామివార్లకు అక్షింతలు వేసి తీర్థ ప్రసాదాలను స్వీకరిస్తారు. శ్రీరామనవమి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆలయ పూజారి, ధర్మకర్తలు కోరారు.

# తీర్థాల, మారెమ్మ తల్లి ఆలయాలకు నూతన కమిటీలు

- ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఉత్తర్వులు

పాలేరు ఏప్రిల్ 04( ప్రజా కలం న్యూస్)

పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయం, ఏదులాపురం మున్సిపాలిటీ రెడ్డిపల్లిలోని మారెమ్మ తల్లి ఆలయానికి నూతన కమిటీలను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఉత్తర్వులు జారీచేశారు. మంత్రి పొంగులేటి సూచన మేరకు ఈ కమిటీ ఎంపిక ప్రక్రియ జరిగింది. సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా భూక్యా రావోజీ, సభ్యులుగా బోజెడ్ల లలితమ్మ, బండారు నాగేశ్వరరావు, మాలోతు వెంకటేశ్వర్లు, సింగిరెడ్డి బాస్ రెడ్డి, మద్దెల ఉప్పలయ్య, భూక్యా సేవియాను నియమించారు. మారెమ్మ తల్లి ఆలయ చైర్మన్ గా తిప్పిరెడ్డి వీరారెడ్డి, సభ్యులుగా కుసుమ రాజారాములు, నాగండ్ల ఉ పేందర్, భట్టు చలమయ్య, చీకటి శ్రీనివాస రావు, వీర్ల వెంకటేష్, అజ్మీర వెంకన్న, కందుల అబ్బిరెడ్డి, బాణోతు భాస్కర్, బి. కమలమ్మ, కీర్తి లక్ష్మీనారాయణ, దండి రామారావును ఎంపిక చేశారు. ఏడాది పాటు వీరు పదవిలో కొనసాగుతారు. తమ పై నమ్మకంతో ఆలయ కమిటీలో చోటు కల్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్లోబల్ స్కూల్ లో "ధూమ్..ధామ్.."

- ఆటపాటలతో దుమ్ము రేపిన చిన్నారులు..
- అద్భుతంగా స్కూల్ డే కార్యక్రమం..

కూసుమంచి, ఏప్రిల్ 4( ప్రజా కలం న్యూస్ ) చూడటానికి చిన్నారులే..కానీ డ్యాన్స్ లో దుమ్ము రేపారు.. పెద్దలను సైతం ఆకట్టుకున్నారు.. వారి చూడముచ్చటైన డ్యాన్స్ లతో తల్లిదండ్రులు మురిసిపోయారు.. అద్భుతమైన ప్రదర్శనతో చూసేవారు మంత్రముగ్ధులైయ్యారు.. వావ్ సూపర్ అంటూ తల్లిదండ్రులు కేరింతలు.. చప్పట్ల మారుమోతలతో గ్లోబుల్ స్కూల్ ఆవరణం దద్దరిల్లింది.. ఇదంతా సిటిలో జరిగిన ప్రోగ్రామ్ కాదు.. పల్లెటూరు లో జరిగిన స్కూల్ డే కార్యక్రమం.. కూసుమంచి మండలం కేంద్రంలోని గ్లోబుల్-రెయిన్ బో స్కూల్ లో శుక్రవారం స్కూల్



డే కార్యక్రమం కరస్పాండెంట్ మహ్మద్ ఇర్షాద్ ఆధ్వర్యంలో స్కూల్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్యను అందించాలనే సంకల్పంతో డిజిటల్ తరగతుల ప్రారంభించగా మంచి ఫలితాలు వస్తున్నాయనిస్తున్నారు. అలాగే విద్యార్థి భవిష్యత్తుకు చక్కటి కేతు చేతి రాత ఎంతో అవసరమని కరస్పాండెంట్ ఇర్షాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు కూరపాటి ప్రదీప్, ట్రస్మ జిల్లా అధ్యక్షుడు కాంతారావు, స్టేట్ జనరల్ సెక్రటరీ కె శశిధర్ రెడ్డి, జిల్లా ట్రెజరరీ వై నాచరయ్య, డివిజన్ ప్రెసిడెంట్ శివకృష్ణ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, స్టేట్ మెంబర్ రామచంద్రయ్య, పాలేరు డివిజన్ సెక్రెటరీ బి శ్రీనివాస్, శ్రీకాంత్, సూరిబాబు, వి6 జిల్లా బ్యూరో ఇన్చార్జ్ ఖధీర్, దిశాబ్యూరో ఇంచార్జ్ సాగర్, నవతెలంగాణ బ్యూరో ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, జేవిఆర్ కాలేజ్ ప్రెసిడెంట్ రమేష్, గ్లోబల్ స్కూల్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# 8.7 లక్షల కోట్ల ఆస్తులతో వక్ఫ్ బోర్డు




న్యూఢిల్లీ : భారత్ లో అతి ఎక్కువ భూమి ఎవరి అధీనంలో ఉందో తెలుసా..? భారతీయ రైల్వే బోర్డు వద్ద..ఆ తర్వాతి స్థానం సాయుధ దళాలది.ఇక మూడో అతి పెద్ద భూస్వామిగా వక్ఫ్ బోర్డ్ ఉంది.వక్ఫ్ బోర్డ్ వద్ద మొత్తం 8.7 లక్షల స్థిర, చరాస్తులు ఉన్నాయి. వీటిలో 9.4 లక్షల ఎకరాల భూమి ఉంది. దీని మొత్తం విలువ రూ.1.2 లక్షల కోట్లు. అంత భారీ ఆస్తులున్న వక్ఫ్ బోర్డ్ విషయంలో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. వక్ఫ్ చట్టానికి సవరణ తీసుకొస్తోంది. ఈ సవరణ విషయంలో ఇప్పుడు వివాదం నెలకొంది. సవరణ బిల్లు పార్లమెంట్ లో పాసవ్వడంతో వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు వస్తాయి.ప్రస్తుతం అమలులో ఉన్న వక్ఫ్ చట్టాన్ని 1995లో రూపొందించారు. ఆ తర్వాత ఇప్పుడు సవరణ చేపట్టారు. వక్ఫ్ సవరణ బిల్లు -2024 పార్లమెంట్ ముందుకొచ్చింది. సవరణ బిల్లు పాసయితే ముస్లిం సమాజానికి నష్టం జరుగుతుందని ఆయా సంఘాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. ప్రతిపక్షాలు కూడా ఈ బిల్లుని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అసలు 1995 వక్ఫ్ చట్టంలో ఏముంది..ఇస్లాం సంప్రదాయం ప్రకారం ముస్లిం సమాజ ప్రయోజనం కోసం చేసే దానాన్ని, ఇచ్చే విరాళాన్ని వక్ఫ్ గా పరిగణిస్తారు. వక్ఫ్ ఆస్తులు భగవంతుడికి చెందుతాయని వారు నమ్ముతారు. ఢిల్లీ సుల్తానులనుంచి వక్ఫ్ సంప్రదాయం మొదలైంది. ఆ తర్వాత దాన్ని కొనసాగిస్తున్నారు. వక్ఫ్ భూముల్ని.. మసీదులు, మదర్సాలు, షాదీమంజిల్ లు, అనాథ ఆశ్రమాలు, శ్మశాన వాటికలకోసం వినియోగిస్తున్నారు. అయితే వక్ఫ్ ఆస్తులు చాలా వరకు అన్యాక్రాంతం అయ్యాయనేది ప్రధాన ఆరోపణ. వక్ఫ్ బోర్డ్ సమర్థంగా వాటిని నిర్వహించలేకపోవడం వల్లే అవి అన్యాక్రాంతం అయ్యాయని ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై 2006లో అప్పటి యూపీఏ ప్రభుత్వం సచార్ కమిటీ వేసింది. ఆ కమిటీ నివేదిక ప్రకారం సుమారు 58,889 వక్ఫ్ స్థలాలు ప్రస్తుతం అన్యాక్రాంతంలో ఉన్నాయి. 13వేల ఆస్తులపై కోర్టు కేసులున్నాయి. ఇక 4.35 లక్షల ఆస్తుల గురించి తగిన సమాచారమే లేదు. సో.. ఇంత నష్టం జరుగుతున్నా చూస్తూ ఊరుకోవాలా అనేది ఎన్డీఏ ప్రభుత్వం వేస్తున్న ప్రశ్న. వక్ఫ్ ఆస్తుల్ని పరిరక్షించేందుకు కొత్త చట్టం పనికొస్తుందని అంటున్నారు నేతలుప్రస్తుతం దేశవ్యాప్తంగా 30 వక్ఫ్ బోర్డ్ లు ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్లోని బోర్డులు వక్ఫ్ ఆస్తులని నిర్వహిస్తుంటాయి. అయితే కొత్త చట్టం అమలులోకి వస్తే బోర్డు సభ్యుల నియామకంలో ప్రభుత్వ పాత్ర గణనీయంగా పెరుగుతుంది. ఇప్పటి వరకు సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ సభ్యులందరూ ముస్లింలు ఉండేవారు. ఇకపై ఇద్దరు ముస్లిమేతరులకు సభ్యత్వం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ సభ్యుల్లో ఇద్దరు ముస్లిం మహిళలు కూడా ఉండాలని ప్రభుత్వం బిల్లులో ప్రతిపాదించింది. ఈ సవరణలను ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.వక్ఫ్ వివాదాలపై ఇప్పటి వరకు వక్ఫ్ ట్రిబ్యునల్ తీర్పు అంతిమం. కానీ ఇకపై ఆ ట్రిబ్యునల్‌లో జిల్లా జడ్జితో పాటు రాష్ట్ర ప్రభుత్వం నియమించే అధికారి కూడా ఉండాలని బిల్లులో ప్రతిపాదించారు. వక్ఫ్ ట్రిబ్యునల్ తీర్పులను హైకోర్టులో సవాలు చేసే అవకాశం కూడా ఇచ్చారు. కొత్త చట్టంగా అమలులోకి వచ్చాక 6 నెలల లోపు దేశంలోని ప్రతి వక్ఫ్ ఆస్తినీ సెంట్రల్ పోర్టల్ లో విధిగా నమోదు చేయించాలి. ఇక వక్ఫ్ ఆస్తుల విషయంలో జిల్లా కలెక్టర్లకు కూడా అధికారాన్నిస్తోంది కొత్త బిల్లు.కొత్త బిల్లు వల్ల వక్ఫ్ ఆస్తులపై ప్రభుత్వ పెత్తనం పెరిగిపోతుందని, ఆ ఆస్తుల్ని క్రమక్రమంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఇవి వట్టి అపోహాలేనంటున్నారు కేంద్ర మంత్రులు. బిల్లుని సమగ్రంగా పరిశీలించాలంటున్నారు. ఇప్పటి వరకు వక్ఫ్ ఆస్తులు ముస్లింలలో కొంతమంది పెద్దవారి చేతుల్లో ఉన్నాయని, వాటిని పేదవారి దగ్గరకు తెచ్చేందుకే ఈ బిల్లు అని అంటున్నారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా వక్ఫ్ ఆస్తుల్ని అన్యాక్రాంతం చేసి వారి సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారని, అలాంటి పనులకు ఇప్పుడు చెక్ పెట్టినట్టవుతుందని కేంద్రం వాదిస్తోంది.వక్ఫ్ బోర్డ్ ఆధీనంలో ఉన్న భూములను సరిగా వినియోగించుకుంటే వాటిపై ప్రతి ఏటా 1.2 లక్షల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందనేది సచార్ కమిటీ నివేదిక చెబుతోంది. కానీ ప్రస్తుతం కేవలం ఏడాదికి 200 కోట్ల రూపాయలు మాత్రమే ఆదాయం వస్తోందట. తాజా సవరణ వల్ల ముస్లిం సమాజానికి భారీ నష్టం తప్పదని విశ్లేషకులు అంటున్నారు. అందుకే, ప్రతిపక్షలు తమ వాదనను బలంగా వినిపిస్తున్నాయి.

# ఎల్ఆర్ఎస్ ద్వారా రూ.వెయ్యి కోట్లు

## మరో నెల గడువు పెంచిన ప్రభుత్వం



హైదరాబాద్ : లేఅవుట్ల క్రమబద్ధీకరణ ఎల్ఆర్ఎస్ గడువు ముగిసింది. ఎల్ఆర్ఎస్ ఆదాయం, అప్లికేషన్లపై అధికారులు ప్రకటన చేశారు. ఎల్ఆర్ఎస్ ద్వారా రూ.వెయ్యి కోట్లకు పైగా ఆదాయం వచ్చిందని ప్రకటించారు. 6.87 లక్షల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ప్రాసెస్ చేశామని తెలిపారు.అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ తెలంగాణ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ అమలు చేస్తుంది. మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన వారి 25 శాతం రాయితీ కూడా కల్పించింది. ఎల్ఆర్ఎస్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.వెయ్యి కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. ఈ మేరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలను అధికారులు ప్రకటించారు. కాగా మరో నెల రోజుల పాటు ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించారు

ఎల్ఆర్ఎస్ వివరాలు

మున్సిపాలిటీలలో మొత్తం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు- 15.27 లక్షలు

రిజెక్ట్ అయిన దరఖాస్తులు- 15,894

ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు- 6.87 లక్షలు

ఎల్ఆర్ఎస్ ఫీజు పెండింగ్ ఉన్న దరఖాస్తులు- 8.65 లక్షలు

ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు- 2.6 లక్షలు

ప్రొసీడింగ్స్ ఇచ్చిన దరఖాస్తులు- 58,032

రాయితీపై ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినా ఆశించినంత మేర రిజిస్ట్రేషన్లు జరగలేదు. ప్రజల నుంచి ప్రభుత్వం అనుకున్న మేర స్పందన కూడా రాలేదు. దీనిలో భాగంగానే.. మరో సారి ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు గడువును పొడిగించింది.ఇప్పటి వరకు 4 లక్షల మంది దరఖాస్తుదారులు రూ.1200 కోట్ల వరకు ఫీజు చెల్లించారు. పథకం అమలు తర్వాత కొన్ని సాంకేతిక సమస్యలు కూడా ఎదురయ్యాయి. దీనిని అధికారులు పరష్కరించేలోపే గడువు తేదీ సమీపించింది. దీంతో వరుసగా ఉగాది, రంజాన్ పండుగల నేపథ్యంలో చివరి రెండు రోజులు కార్యకలాపాలు సాగలేదు. ఈ నేపథ్యంలో గడువు పొడిగించాలని ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తడంతో.. వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఓటీఎస్‌ను మరో నెల రోజులు పొడిగించింది. 2024-25 ఆర్థిక సంవత్సరం చివరి రోజున అంటే మార్చి 31న 43,700 మంది ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఫీజు చెల్లించారు. ఆ ఒక్క రోజే ఫీజు కింద దాదాపు రూ.124 కోట్ల మేర ఆదాయం వచ్చినట్లు అధికారాలు తెలిపారు. అయితే ఈ గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నేడు నిర్ణయం తీసుకోగా.. ఏప్రిల్ 1వ తేదీన కూడా ఎల్ఆర్ఎస్ కింద ఫీజు చెల్లించిన దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీని వర్తింపజేశారు.ఇదిలా ఉంటే లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) గడువు మార్చి 31తో ముగిసింది. దీంతో వన్ టైమ్ సెటిల్మెంట్ పథకాన్ని ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈసారి గడువు పెంచినప్పటికీ ఫీజులో రాయితీ 25 శాతం కాకుండా తగ్గించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఎల్ఆర్ఎస్ స్కీమ్ 2020లో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. గత ఉత్తర్వుల ఆధారంగా దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీతో ఫీజు చెల్లించేందుకు ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది.ఈ పథకం అమలులో కొన్ని సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. అధికారులు వీటిని పరిష్కరించే లోపు గడువు సమయం ముగిసింది. దీంతో గడువు పొడిగించాలని వినతులు వస్తున్నాయి. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లోనూ పలువురు ఎమ్మెల్యేలు ఎల్ఆర్ఎస్ ఓటీఎస్ గడువును ఏప్రిల్ చివరి వరకూ పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో పాటు ప్రభుత్వానికి ఆశించిన స్థాయిలో రెవెన్యూ రాకపోవటంతో గడువు మరోసారి పొడగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. కొన్ని పరిమితులతో గడువు మరోసారి పొడిగించారు. ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నమోదుకు అవకాశం

హైదరాబాద్ : త్వరలో స్థానిక సంస్థల ఎన్నిక లకు నగారా మోగనుంది. ఎన్నికల సంఘం ఓటరు నమోదును నిరంతర ప్రక్రియగా చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ నాటికి కటాఫ్ తేదీని ఖరారు చేసి తుది ఓటరు జాబితాను ప్రకటించనుంది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 1 నుంచి 18 ఏళ్ళు నిండిన వారికి ఓటుగా నమోదుకు అవకాశం కల్పిస్తున్నారు.గతంలో ఓటర్ల నమోదుకు జనవరి1 తేదీ మాత్రమే ప్రామాణికంగా తీసుకునేవారు. సదరు తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారికి ఓటరుగా అర్హత లభించేది. సదరు విధానానికి స్వస్తి పలికారు. జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 తేదీలను సైతం ప్రామాణికంగా తీసుకోవాలని ఎన్నికల సంఘం నిర్దేశించింది. జాబితాలో లాజికల్ పొరపాట్లు, డెమోగ్రాఫికల్ పొరపాట్లను పూర్తిస్థాయిలో సవరించాలని అధికారులను ఎన్నికల సంఘం ఆదేశించింది.ఏప్రిల్ లో చేపట్టే కార్యక్రమాలకు సంబంధించి యంత్రాంగం సిద్ధమై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి తగు సూచనలు స్వీకరించడమే కాకుండా నమోదుకు సంబంధించిన నిబంధనలు వివరించారు. ఈ క్రమంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త ఓటర్లను నమోదు చేయించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ముఖ్యంగా గ్రామం, వార్డు, డివిజన్ స్థాయిలో ఉండే ఆయా పార్టీల నాయకులు తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ఓట్ల నమోదుపై దృష్టి సారిస్తున్నారు.అరచేతిలోనే ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. ముందుగా అధికారిక వెబ్ సైట్లోకి వెళ్లాలి. సర్వీస్ పోర్టల్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయాలి.

అందులో మొబైల్ నంబర్ సెల్ఫ్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అనంతరం లాగిన్ అవ్వాలి. ఆన్లైన్లో కొత్త ఓటుకు రిజిస్ట్రేషన్ చేసు కోవడం, తప్పులను సరిచేసుకోవడానికి, ఓటు హక్కును ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి బదిలీ చేసుకోవడానికి, జాబితాలో రెండు ఓట్లు ఉంటే ఒకదాన్ని తొలగింపు, ఇతర అంశాలకు సంబంధించి వేర్వేరుగా ఫారం-6, ఫారం-7, ఫారం-8 కనిపిస్తాయి. వాటిలో మీకు కావాల్సిన దానిపై క్లిక్ చేసి అందులో పొందుపర్చాల్సిన వివరాలు నమోదు చేసి సబ్మిట్ చేయాలి. వివరాలు ఏఈఆర్వోకు వద్దకు వెళ్తాయి. పరిశీలించి ఆమోదిస్తారు.వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకోలేని పరిస్థితుల్లో మీ వద్ద ఉన్న మొబైల్లో ఞ్రబిబిజూబ: లనీబివతీబ. వఞతి. ఐనీల. తిని యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి. దానిపై క్లిక్ చేయగానే పోర్టల్ ఓపెన్ అవుతుంది. కొత్తగా ఓటు నమోదు చేసుకోవచ్చు. జాబితాలో పేరుందా లేదా చూసుకునే అవకాశం కల్పించారు.ఓటరు గుర్తింపు కార్డు కావాలనుకునేవారు వెబ్ సైట్ లోకి వెళ్లాలి. అందులో ఈ-ఎపిక్ కార్డు డౌన్లోడ్ అని కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి మొబైల్, ఎపిక్ కార్డు నంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. గుర్తింపు కార్డుకు ఫోన్ నంబర్ అనుసంధానం అయితే ఓటీపీ వస్తుంది. లేకుంటే కాదు. ఫారం-8 ద్వారా ఫోన్ నంబర్ అనుసంధానం చేసుకోవచ్చు. తర్వాత గుర్తింపు కార్డును డౌన్లోడ్ చేసుకోవచ్చు.

ఏయే ఫారం.. ఎందుకంటే...

ఫారం-6: కొత్తగా ఓటరు నమోదు చేసుకునేందుకు ఈ దరఖాస్తును పూరించాలి. ఒక ఫొటో, వయసు నిర్ధారణ పత్రం(ఎస్సెస్సీ మెమో), చిరునామా ధ్రువీకరణ ఉండే కరెంట్ బిల్లు, నల్లా బిల్లు, ఇంటి పన్ను వంటి వాటిని జతచేయాలి.

ఫారం-6ఏ: విదేశాల్లో ఉన్న వారి కోసం ప్రత్యేకంగా ఫార్మాట్ రూపొందించారు. ఎన్నారైలకు రాష్ట్ర ఎన్నికల సంఘం 2018 నుంచి ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించింది.

ఫారం-7: ఓటరు జాబితాలో అభ్యంతరాలకు ఈ ఫారంను పూరించాలి. ఓటరు మరణించినా, ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డా వారిని జాబితా నుంచి తొలగించాలని ఈ పారం ద్వారా ఫిర్యాదు చేయొచ్చు.

ఫారం-8ఏ: పట్టణాల్లో చాలామంది ఒక కాలనీ నుంచి మరో కాలనీకి మారుతుంటారు. ఈ క్రమంలో ఓటు వేసేటప్పుడు ఇబ్బందులు పడుతుంటారు. వారి కోసం ఈ ఫారం ఉప యోగపడుతుంది. ఒక పోలింగ్ బూత్ నుంచి మరో సమీప పోలింగ్ బూత్ కు మారేందుకు దరఖాస్తు చేయాలి.ఇక ఓటరు నమోదు, ఎన్నికలకు సంబంధించి 1950 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. ఫిర్యాదు కూడా చేయొచ్చు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సేవలు అందిస్తారు. అంతేకాకుండా ఇంటర్ నెట్ నుంచి ఈమెయిల్ ద్వారా ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు.కరీంనగర్ జిల్లాలో ప్రస్తుతం 5,30337 మంది పురుషులు, 5.52.358 మంది మహిళలు, 61 ట్రాన్స్ జెండర్స్ మొత్తం 10,82,751 ఓటర్లు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు జాబితాలో మహిళలే ఎక్కువగా నమోదయ్యారు. ఈసారి సైతం వారి సంఖ్య పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. యువత.. ఓటు నమోదుకు ముందుకు రావాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# చట్టాలను ఉల్లంఘించిన వారికే రెడ్ బుక్

**రెడ్ బుక్ పేరు వినగానే ఒకరికి గుండెపోటు... మరొకరికి బాత్రూమ్ లో పడి చేయి విరిగింది**

**వారి మాదిరిగా ప్రతిపక్షనేత ఇళ్లకు తాళ్లు కట్టడం లేదు... స్వేచ్ఛగా తిరగనిస్తున్నాం**

**పాస్టర్ ప్రవీణ్ మృతి విషయంలో పారదర్శకంగా దర్యాప్తు**

**సొంత తల్లి, చెల్లికి న్యాయం చేయని వాడు, ప్రజలను కలవని వాడు మాకు చెబుతాడా?**

**ఉండవల్లి విలేకరుల సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్**



మంగళగిరి : రెడ్ బుక్ పేరు చెప్పగానే వైసిపి నాయకులు బెంబేలెత్తుతున్నారు, ఇప్పటికే ఒకరికి గుండెపోటు వచ్చింది, మరొకరు బాత్రూమ్ లో పడి చేయి విరిగింది. చట్టాలు ఉల్లంఘించిన వారికే రెడ్ బుక్ వర్తిస్తుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టంచేశారు. మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో నిరుపేద కుటుంబానికి శాశ్వత పట్టా అందించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలచేసింది. మేము అంబేద్కర్ గారి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నాం. మేము ప్రతిపక్షనేత ఇంటిగేటుకు తాళ్లు కట్టలేదు, తప్పుడు కేసులు బనాయించడం లేదు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కంటే ఎక్కువగా జగన్ కు జడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చాం. ఆయన స్వేచ్ఛగా ప్రజల్లోకి వెళ్లే అవకాశం కల్పిస్తున్నాం. వారు తప్పుడు ప్రచారం చేస్తే ఎలా తిప్పికొట్టాలో మాకు తెలుసు.

**తప్పుడు ప్రచారం చేస్తున్నందుకే రెడ్ బుక్ పేరు చెప్పా.**

కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో 35వేలమంది ప్రజలు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు పొట్టచేతబట్టుకొని వలసలు వెళ్లారు. యువగళం పాదయాత్ర సమయంలో అక్కడ వలసలను నివారిస్తానని హామీ ఇచ్చా. ఆ మాటమేరకు కనిగిరిలో తొలి రిలయన్స్ సిబిజి ప్లాంటు ఏర్పాటుచేశాం. అక్కడ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి 50వేల ఎకరాల భూములు ఇచ్చేందుకు తమ రైతులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. దానిపై రిలయన్స్ డైరక్టర్ స్పందించి 50ప్లాంట్లు అక్కడే ఏర్పాటుచేస్తామని అన్నారు. కరువు ప్రాంతంలో పెద్దఎత్తున యువతకు ఉపాధి కల్పించేందుకు ఇటువంటి ప్రాజెక్టులు తెస్తుంటే వైసిపి వారికి కడుపుమంట దేనికి? బొబ్బలు వస్తాయంటూ దానిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆ దుష్ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకే అటువంటి వారిని రెడ్ బుక్ లోకి ఎక్కిస్తానని చెప్పా.

**జగన్ కు సొంతవాళ్లను కలిసేందుకే తీరికలేదు**

సొంత చెల్లి, తల్లికి న్యాయం చేయలేని వారు మాకు చెబుతారా? ప్రిజనరీ ఆలోచనలన్నీ జైలువైపే ఉంటాయి. తప్పుచేశారు కనుక ఆయన ధైర్యంగా ప్రజల్లో తిరగలేకపోతున్నాడు. అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఎవరినీ కలవలేదు, ప్రతిపక్షంలోకి వెళ్ళిన తరువాత కూడా కనీసం కార్యకర్తలను కలిసే సమయం జగన్ కు లేదు. ప్రజలను కలిసే ఓపిక ఆయనకు ఎక్కుడుంది? ప్రజాసమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అయిదేళ్లు ఆయన నివసించే ప్రాంతంలో ప్రజల సమస్యలను ఎందుకు పరిష్కరించలేదు? పైగా ఆయన ఇంటిదారి కోసం పేదోళ్ల ఇళ్లను కూల్చారు. పేదలకు అండగా నిలిచే ప్రజాప్రభుత్వం మాది. మాతో అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడలేక కులం, మతం, ప్రాంతం పేరుతో విద్వేషాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో మా ప్రభుత్వం పారదర్శకంగా దర్యాప్తు చేస్తోంది. తప్పుచేసిన వారు ఎవరైనా వదిలే ప్రసక్తిలేదు.

**విజనరీ ? ప్రిజనరీకి ఎంతో తేడా ఉంది!**

విజనరీ లీడర్ కు ? ప్రిజనరీకి ఎంతో తేడా ఉంది. ప్రపంచంలో వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా మనబిడ్డలను సిద్ధం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. 1994లో చంద్రబాబు తొలిసారి సిఎం అయినప్పుడు కొందరు ప్రత్యర్థులు కంప్యూటర్లు అన్నం పెడతాయా అంటూ అవహేళన చేశారు. ఇప్పుడు హైదరాబాద్ లో ఐటి ఎన్నిలక్షలమంది యువత ఉద్యోగాలు చేస్తున్నారో కళ్లముందు కన్పిస్తోంది. చంద్రబాబునాయుడు ఎంతో ముందుచూపుతో ఆలోచించి ఐటి టవర్, ఐఎస్ బి, జీనోమ్ వ్యాలీ, అవుటర్ రింగ్ రోడ్డు, శంషాబాద్ ఎయిర్పోర్ట్ వంటివాటిని అభివృద్ధి చేశారు. ఫలితంగా ఈరోజు హైదరాబాద్ అంతర్జాతీయస్థాయి నగరంగా తయారైంది. విభజిత ఆంధ్రప్రదేశ్ ను అదేస్థాయిలో అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు అవిశ్రాంతంగా కృషిచేస్తున్నారు. నిరుపేదలను పేదరికం నుంచి శాశ్వతంగా బయటకు తేవాలన్న లక్ష్యంతో పి4 విధానానికి రూపకల్పన చేసి, ఇటీవల ప్రారంభించారు.

**రైతులకు న్యాయం చేసే బాధ్యత మాది**

రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. వరికి సంబంధించి గత ప్రభుత్వ బకాయిలను చెల్లించడమేగాక కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొన్న ధాన్యానికి ఎప్పటికప్పుడే డబ్బు రైతుల ఖాతాల్లో జమచేస్తున్నాం. తక్కువ ధర పలికే కొన్నిరకాల మిర్చి కనీస మద్ధతుధర రూ.11,500 అందజేస్తున్నాం. పసుపు ధరలకు సంబంధించి నేను దృష్టిసారించా. గిట్టుబాటు ధరలపై అచ్చంనాయుడు, నాదెండ్ల మనోహర్ లతో కూడిన కమిటీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. రైతు నష్టపోకుండా చూసుకునే బాధ్యత మా ప్రభుత్వానిది. కొన్నిరకాల పంటల ఎక్కువగా వచ్చినపుడు మార్కెట్ ఇంటర్వెన్షన్ తో ధరలను స్థిరీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

# అన్నమయ్య జిల్లాను కరవు జిల్లాగా ప్రకటించాలి



రాయచోటి : అన్నమయ్య జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి అన్ని విధాలుగా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. రాయచోటిలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి పాలన అవినీతి అక్రమాలు దౌర్జన్యాలను శ్రీకాంత్ రెడ్డి ఎండగట్టారు. రాయచోటి నియోజకవర్గం లోని ఆరు మండలాలుగా ఆరు కరువు మండలాలుగా ప్రకటించి రైతులను కూలీలను ప్రజలను యుద్ధ ప్రాతిపదికను ఆదుకోవాలని డిమాండ్ చేశారు .జగన్ ఐదేళ్లలో పెద్దగా కరవు ఛాయలు కనపడలేదన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో మొదటి ఏడాదిలోనే దారుణమైన కరవు పరిస్థితులు దాపురించాయన్నారు. రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆయన ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు. కొద్దిగా ఉన్న నీటితోనే పెట్టిన పంటలు చేతికి రావడం లేదన్నారు. వచ్చిన పంటలను అమ్ముకునే పరిస్థితి లేదన్నారు. టమోటో పంటకు గిట్టుబాటు ధర లేదన్నారు. రైతుల జీవితాలు కష్టతరంగా మారాయన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల బోర్లు ఎండుతున్నాయని అన్నారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాలలో తీవ్ర త్రాగునీటి ఎద్దడి నెలకొందన్నారు. మామిడి తోటలు నిట్ట నిలువునా ఎండుతున్నాయన్నారు. వేల రూపాయలు పెట్టి ట్యాంకర్ల ద్వారా మామిడి చెట్లుకు నీళ్లు నింపుకోలేని పరిస్థితులు వున్నాయన్నారు. నీళ్లు తోలుకునేందుకు కేంద్ర ప్రభుత్వ ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకం ద్వారా బిల్లులు పొందవచ్చునని, వారాంతానికి బిల్లులు చెల్లించాలని, బిల్లులను రైతులకు అడ్వాన్స్ గా ఇచ్చినా ఇంకా మంచిదేనని ఆయన సూచించారు. మామిడి రైతులపై ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచనలు చేయాలని కోరారు. రైతులకు ఉచిత బోర్లు వేస్తామని కూటమి పెద్దలు చెప్పారన్నారు. గత ప్రభుత్వంలో ఉచిత బోర్లు వేసి వాటికి విద్యుత్ సర్వీసులను కూడా మంచి సంకల్పంతో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం 51 కరవు మండలాలను ప్రకటించిందన్నారు. ప్రక్కనే ఉన్న వైఎస్ఆర్ జిల్లాలో స్వల్ప కరవు, తీవ్రకరవు ఉన్న మండలాలను ప్రకటించారన్నారు. అన్నమయ్య జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా కరవు మండలంగా ప్రకటించక పోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. రాయచోటి నియోజక వర్గంలో 6 మండలాల్లోనూ తీవ్ర కరవు పరిస్థితులు ప్రభుత్వానికి కనపడలేదా అని ప్రశ్నించారు. గతంలో వర్షపాత నివేదికల మూలంగా రాయచోటి నియోజక వర్గంలోని సంబేపల్లె మండలం కరవు మండలాల జాబితాలో రాలేదని, కరవు మండలంగా చేర్చాలని తాము పలుమార్లు ప్రభుత్వాన్ని కోరామని ఆయన గుర్తు చేశారు. అప్పట్లో కొందరు రాద్దాంతం చేశారన్నారు.

ఇప్పుడు ఇక్కడ కరవు లేదు అనుకుంటు న్నారా? రైతులు సుఖంగాఉన్నారనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. మామిడి చెట్ల పరిస్థితి దారుణంగా ఉంది.. ప్రతి బోరు ఎండిపోయే పరిస్థితులుదాపురించాయన్నారు. రైతులు బంగారాన్ని తాకట్టు పెట్టి బోర్లు వేస్తున్నారు. రైతులు ఇంత దయనీయమైన పరిస్థితులతో ఇబ్బందులు, కష్టాలు పడుతుంటే ఈ ప్రభుత్వానికి జాలి కలగదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. కరవు మండలాలుగా ప్రకటించడంలోనే ఇంత నిర్లక్ష్యంగా ఉంటే రేపు ఇన్స్యూరెన్స్ లు ఏవిధంగా ఇస్తారు? ఏ విధంగా పంటల పరిహారం అందచేస్తారు? అని ఆయన నిలదీశారు. ఆ రోజు రైతులకు భారం లేకుండా జగన్ ప్రభుత్వవేే ఇన్స్యూరెన్స్ కు ప్రీమియాన్ని చెల్లించిందన్నారు.ఇన్స్యూరెన్స్ వచ్చేలా చేస్తే మేము ఇంకా బాగా చేస్తామని ఇప్పటి ప్రభుత్వ పెద్దలు హేళనగా మాట్లాడారన్నారు. ఈ ఏడాదికి రైతు భరోసా ఒక్క రూపాయి చెల్లించక పోతిరి? ఏ రకమైన ఇన్స్యూరెన్స్ లకు ప్రీమియంలు కట్టాకపోతిరి? ఇన్స్యూరెన్స్ లు.. ఇన్ పుట్ సబ్సిడీల మాటే లేదు.. కరవు మండలాల ప్రకటన ప్రసక్తే లేకుండా చేశారని ఆయన మండిపడ్డారు. అన్నమయ్య జిల్లాను కరవు జిల్లాగా ప్రకటించాలని, రాయచోటి నియోజక వర్గంలోని 6 మండలాలను తీవ్ర కరవు మండలాలుగా గుర్తించి రైతులను ఆదుకోవాలని శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వానికి విన్నవించారు.

## కాంగ్రెస్ పార్టీతోనే పేదల సంక్షేమం సాధ్యం

### పోచంపల్లి రాంనగర్ లో సన్న బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ పోచంపల్లి పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్ తడక వెంకటేశం

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 04,(ప్రజా కలం)

కాంగ్రెస్ పార్టీతోనే పేదల సంక్షేమం సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ పోచంపల్లి పట్టణ



అధ్యక్షుడు భారత లవ కుమార్ తడక వెంకటేశం అన్నారు. పోచంపల్లి మండల కేంద్రంలో రామ్ నగర్ కాలనీలో రేషన్ షాప్ లో పేదలకు సన్న బియ్యాన్ని కాంగ్రెస్ పార్టీ పోచంపల్లి పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్ తడక వెంకటేశం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే లేదురా సంక్షేమం ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని వారన్నారు. చరిత్రలో ఎవరూ చేయని విధంగా పేద ప్రజల కోసం సన్న బియ్యం పంపిణీ చేయడం కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన ఎప్పుడూ ఉంటుందని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

### -యాచారం సబ్ ఇన్స్పెక్టర్ ఉయ్యాల మధు

### -మాల్ లో అర్బన్ బ్రాండ్స్ మెన్స్ వేర్ షాప్ ఓపెనింగ్

యాచారం ఏప్రిల్ 04 (ప్రజా కలం)

యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని యాచారం సబ్ ఇన్స్పెక్టర్ ఉయ్యాల మధు అన్నారు.శుక్రవారం యాచారం మండలం మాల్ గ్రామంలో సిద్ధగొని రామకృష్ణ,గొల్లపల్లి వరుణ్ ఏర్పాటు చేసిన అర్బన్ బ్రాండ్స్ మెన్స్ వేర్ షాప్ ని అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో యువత సమయాన్ని వృధా చేయకుండా ఆర్థికంగా ఎదగడానికి స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో రైటర్ మురళీ,తెలంగాణ పత్రిక రిపోర్టర్ పల్లపు విజయ్,చిన్నోళ్ళ శ్రీకాంత్,సీకిలమెట్ల కిరణ్,మించ రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హెడ్ కానిస్టేబుల్ డేరంగుల జంగయ్య జన్మదిన వేడుకలు

యాచారం ఏప్రిల్ 04 (ప్రజా కలం)

యాచారం మండల పరిధిలో మల్కిజ్ గూడ గ్రామానికి చెందిన,హైదరాబాదులో మీర్పేట్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్,రాచకొండ సొసైటీ కోఆపరేటివ్ డైరెక్టర్ డేరంగుల జంగయ్య జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానించి ఘనంగా నిర్వహించారు.ఆయన స్నేహితులు,శ్రేయోభిలాషులు జన్మదిన వేడుకల సందర్భంగా పేద కుటుంబంలో జన్మించి,చిన్ననాటి నుండి కష్టపడి కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ వరకు విధులు నిర్వహిస్తున్నారు.భవిష్యత్తులో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించాలని వారు ఆశీర్వదించారు.ఆయన బంధువులకు,మిత్రులకు,ఎవరికైనా ఆపద వచ్చిందంటే తన సంపాదనలో సగం ప్రజా జీవితానికి అంకితమవుతారు.అటువంటి పోలీసులు తక్కువ ఉంటారు.ఆయనలో ప్రేమ అభిమానం మంచి మనసున్న పోలీస్ విధులు నిర్వహిస్తున్నందుకు ఆ ఊరి గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తారు.ఈ యొక్క కార్యక్రమంలో టీచర్ శేఖర్,బోడ మధు,గడల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

హయత్ నగర్, ఏప్రిల్ 4(ప్రజా కలం):

హయత్ నగర్ డివిజన్లోని భూలక్ష్మి నగర్ కమ్యూనిటీ హాల్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల సీసీ కెమెరాల పరికరం మొత్తం కాలిపోవడంతో జరిగిందని సమాచారం రావడంతో, స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలపడంతో పాటు, కాలనీలోని సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలను కాలనీవాసులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కాశీపతి గారు, సంక్షేమ సంఘం సభ్యులు రవి కిరణ్ , శ్రీధర్, దామోదర్ రెడ్డి , గంగాధర్ , సత్యనారాయణ , శ్రీనివాస్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





# దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉంది

### 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ఇన్చార్జి వినోద్ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కేఎల్ఆర్

కందుకూరు, ఏప్రిల్ 04, (ప్రజా కలం)

కందుకూరు మండలంలో టక్కరి రామిరెడ్డి గార్డెన్ లో జరిగిన జై బాపు జై భీమ్, జై సంవిధాన్ అభియాన్' సమన్వయ సమావేశంలో ముఖ్య అతిథిగా ఇన్చార్జి వినోద్ పాల్గొన్నారు.భారతదేశ చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉందని ఎన్నో త్యాగాలు చేసి నిర్మించుకున్న ఈ దేశంలో రాజ్యాంగాన్ని వాటి ఉద్దేశాన్ని, అదేవిధంగా మహనీయుల గొప్పతనాన్ని తెరమరుగు చేసే కుట్రలు జరుగుతున్నాయని అందుకే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దేశవ్యాప్తంగా జాతిపిత మహాత్మాగాంధీ గొప్పతనం, రాజ్యాంగం ఆవశ్యకతలను ప్రజలకు వివరించడమే 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్' ముఖ్య ఉద్దేశ్యమని 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ఇన్చార్జి వినోద్ తెలియజేశారు . నియోజవర్గంలో అన్ని బ్లాక్లు, వార్డులలో, గ్రామాలలో 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పేరుతో అభియాన్' కాంగ్రెస్ పార్టీ ప్రచారోద్యమానికి శ్రీకారం చుట్టనుందనీ కేఎల్ఆర్ తెలిపారు.జాతిపిత మహాత్మాగాంధీ గొప్పతనం, రాజ్యాంగం ఆవశ్యకతలను ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో 'సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర'ను కాంగ్రెస్ పార్టీ నిర్వహించనుందనీ పేర్కొన్నారు. గ్రామ, పట్టణ స్థాయిల్లో జరగనుందనీ వివరించారు. దేశంలో మత చందోసవాదుల ప్రభుత్వాలు చేస్తున్న విచ్చినాన్ని చూసి రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని గుర్తు చేశారు. 'సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర'ను కూడా ప్రారంభించనుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పార్లమెంటులో చేసిన ప్రసంగాన్ని ఉటంకిస్తూ, రాజ్యాంగాన్ని అణగదొక్కడానికి ప్రయత్నిస్తోందని, బిఆర్ అంబేద్కర్ను బిజెపి అగౌరవపరిచిందని ఆరోపిస్తూ, రాజకీయ వివాదంలో చిక్కుకున్నందున కాంగ్రెస్ 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్' కార్యక్రమాన్ని ముఖ్య ఉద్దేశంగా పెట్టుకుందని తెలిపారు. అయితే, చరిత్రలో అనేక సందర్భాల్లో అంబేద్కర్ను అవమానించిన బిజెపి ప్రభుత్వం తన రాజకీయ ఎజెండాను నెరవేర్చుకోవడానికి రాజ్యాంగాన్ని సవరించిందని కెఎల్ఆర్ ఆరోపించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిగ్గు, శరం ఉంటే కార్పొరేటర్ సుజాత నాయక్ కు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

-అవమానించినందుకు కాళ్లు కడిగి నెత్తిన పోసుకొని క్షమాపణ కోరాలి

-కేసు నుంచి కాపాడాలని అసెంబ్లీ లాబీలలో సీఎం, మంత్రుల కాళ్లు పట్టుకొని వేడుకుంటున్నాడు

-కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంటే..

-దొంగ చాటున కొబ్బరికాయలు కొట్టడం సిగ్గుచేటు -సుధీర్ రెడ్డి పై మధుయాష్కీ గౌడ్ ఫైర్

-ఈనెల 7న మంత్రి శ్రీధర్ బాబు చేత నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు వెల్లడి..



ఎల్బీ.నగర్, ఏప్రిల్ 4(ప్రజా కలం)

కార్పొరేటర్ సుజాత నాయక్ పై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సహించ రానివని.. సుధీర్ రెడ్డికి నీతి, నిజాయితీ సిగ్గు , శరం, లజ్జ ఉంటే సుజాత నాయక్ కాళ్ళు మొక్కి క్షమాపణ వేడుకోవాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. వనస్థలిపురం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మధు యాష్కి గౌడ్ మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలను గౌరవించాల్సిన సంస్కారం , సభ్యత సుధీర్ రెడ్డి కి లేదని విమర్శించారు. గిరిజన మహిళ కార్పొరేటర్ వ్యక్తిత్వాన్ని అవమానిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన సుధీర్ రెడ్డి ఇప్పటి వరకు క్షమాపణ చెప్పకపోవడం దుర్మార్గమన్నారు. మీ ఇంట్లో కూడా మహిళలు ఉన్నారు కదా..? ఇలానే ఎవరైనా మాట్లాడితే ఊరుకుంటావా ? అని ప్రశ్నించారు. ఏమాత్రం నీతి , నిజాయితీ ఉన్న సుధీర్ రెడ్డి .. కార్పొరేటర్ కాళ్లు కడిగి నెత్తిన నీళ్లు చల్లుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినందున న్యాయపరంగా పోరాటం ఉంటుందని, పోలీసులు కూడా వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. చేసిన తప్పుకు క్షమాపణ చెప్పకపోగా.. కాపాడాలని అసెంబ్లీ లాబీలలో సీఎం, మంత్రుల కాళ్ల పట్టుకొని బతిమిలాడుతున్నాడని ఆరోపించారు. సుధీర్ రెడ్డి మాట్లాడిన మాటలు సభ్య సమాజం అసహ్యించుకుంటుందని, ఆయన పార్టీ అధినేత కేసిఆర్ కూడా క్షమించటం లేదని పేర్కొన్నారు. సమయం వచ్చినప్పుడు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధికి గత బీఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాలలో రాని నిధులు .. 15 నెలల తమ రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వంలో వచ్చాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, మా ప్రభుత్వం.. నిధులు మంజూరు చేస్తే తట్టుకోలేక, దొంగ చాటున భూములు కబ్జాలు చేసే గల్లీ లీడర్లు, రౌడీ షీటర్లను వెంట వేసుకొని వెళ్లి సుధీర్ రెడ్డి కొబ్బరికాయలు కొడుతూ శంకుస్థాపనలతో డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. మీ తొట్టి గ్యాంగుల ఆటలు సాగవాని హెచ్చరించారు. పార్కులకు తాళాలు వేస్తున్నారని అబద్ధాలు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నాడని, పార్కుల పేరుతో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి అక్రమ సంపాదనతో సుధీర్ రెడ్డి వేలకోట్లకు ఎదిగాడని ఆరోపించారు. మలక్ పేట్ లో సుధీర్ రెడ్డి సైకిల్ పై తిరిగే రోజుల్లో, తాను బైక్ పై తిరిగానని.. కానీ అక్రమ సంపాదనతో ఈరోజు సుధీర్ రెడ్డి వేలకోట్లకు పడగలెత్తాడని విమర్శించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి ఆధ్వర్యంలో ప్రోటోకాల్ ప్రకారం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుగుతాయని అన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా అభివృద్ధి పనులకు తాను సహకరిస్తున్నానని, రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేపట్టాలన్నదే తన ఉద్దేశమన్నారు. ఈనెల 7న ఎల్బీనగర్ నియోజకవర్గం లో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవానికి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు హాజరు అవుతున్నారని పేర్కొన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే కూడా వచ్చి కొబ్బరికాయ కొట్టవచ్చునని పేర్కొన్నారు. అంతేకాని తన జేబులో నుంచి డబ్బులు ఇస్తున్నట్లుగా దొంగ చాటుగా కొబ్బరికాయలు కొట్టి.. చిల్లర రాజకీయాలు చేయవద్దు అని హెచ్చరించారు. మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యే రోజున కొబ్బరికాయ కొట్టి ఆ నీళ్లు నెత్తిన చల్లుకొని సుజాత నాయక్ ని క్షమాపణ కోరాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగుల వెంకటేశ్వర రెడ్డి , బానోతు సుజాత నాయక్ , మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్ , పీసీసీ సెక్రెటరీ గజ్జి భాస్కర్ యాదవ్ , డివిజన్ అధ్యక్షులు కుట్ల నర్సింహా యాదవ్ , చెన్నగోని రవీందర్ గౌడ్ , శ్రీపాల్ రెడ్డి , శశిధర్ రెడ్డి , మంజుల రెడ్డి , వేణుగోపాల్ యాదవ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ , బుద్దా సత్యనారాయణ , నేలపాటి రామారావు , గణేష్ నాయక్ , మహిళా కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు స్వర్ణ మాధవి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి సాయి నికేష్, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, గజ్జి శ్రీనివాస్ యాదవ్, బండి గారి శ్రీనివాస్ గౌడ్, కళ్లెం సుజాత రెడ్డి, వసంత, రాజేశ్వరి, రజిని రావు, అనసూయ కవిత, పుష్పనీలా, మణి శ్రీ, ఎస్టీ సెల్ ఎల్బీనగర్ అధ్యక్షులు రమేష్ నాయక్, భీమిడి రామకృష్ణారెడ్డి, కోటగిరి శ్రీనివాస్, చెరుకు భవాని శంకర్, గుర్రం చంద్రశేఖర్, పెద్దలు, విజయ పాల్ రెడ్డి, బోడ రాజశేఖర్, తోకటి కిరణ్, కారుకొండ శివ, తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా బిజెపి నూతన కార్యాలయం ప్రారంభోత్సవం

### బాజాపా ని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తా - వనపల్లి శ్రీనివాస్ రెడ్డి

ఎల్బీ.నగర్,ఏప్రిల్ 4(ప్రజా కలం):

నియోజకవర్గ పరిధిలోని మన్సురాబాద్ డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రంగారెడ్డి జిల్లా బిజెపి నూతన కార్యాలయాన్ని బిజెపి శ్రేణులు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రానున్న రోజులలో బిజెపి కార్యాచరణను, అటల్ బిహారీ వాజ్పాయ్ ఉత్సవాలు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, అంబేద్కర్ పూలే జయంతి ఉత్సవాల గురించి అలాగే రానున్న ఎలక్షన్లలో బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ,పేరాల శేఖర్ జీ.సుభాష్ చందర్, జీ.శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ , జోర్రిగల శ్రీకాంత్ , కొత్త రవీందర్ గౌడ్ , కళ్ళెం బాల్ రెడ్డి ,చెన్నకేశవ రెడ్డి, కొప్పుల నరసింహ రెడ్డి, లచ్చి రెడ్డి ,కళ్ళెం నవజీవన్ రెడ్డి, బండారి భాస్కర్, మహిళా మోర్చా నాయకులు గీతా రెడ్డి , గంగాధర్ రెడ్డి ,శివ సింగ్, అనిల్ గౌడ్, రాధాకృష్ణ యాదవ్, హనుమంత నాయక్, నరేంద్ర ముదిరాజ్, సంజీవ్ , అశోక్ , మహిళా మోర్చా నాయకులు, బీజేవైఎం నాయకులు, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇన్ఫాంట్ జీసస్ ఇంగ్లీష్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ప్రోగ్రామ్

గజ్వేల్:04 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ లోని ఇన్ఫాంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బుధవారం




యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ప్రోగ్రాం ప్రిన్సిపల్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చంటి పాల్గొని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు గురించి వారి భవిష్యత్తుకు తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల పాత్ర గురించి వారి క్రమశిక్షణలో ప్రతినిత్యం వారికి తోడుగా ఉంటూ నడిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ భాగ్యలక్ష్మి, జ్యోత్స్న దేవి, స్రవంతి, మౌనిక, సౌందర్య, భవాని, మాధురి, ప్రత్యూష, బాలమణి, శారద, శైలజ, మమత, అనూష, ప్రవీణ్ , విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తహసిల్దార్ కి ప్రధాని మోడీ చిత్రపటం అందజేత

గజ్వేల్ నియోజకవర్గం:04 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

భారతీయ జనతా పార్టీ కుకునూరుపల్లి మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో భరతమాత ముద్దుబిడ్డ భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోది చిత్రపటం తహసిల్దార్ సుజాత కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ గౌరారం కృష్ణ, జనరల్ సెక్రెటరీ దాసరి స్వామి, ఉపాధ్యక్షులు బోనాల రాజు, యువ మోర్చా అధ్యక్షులు ఈసాల



నవీన్, కోశాధికారి మల్లిపెద్ది రమేష్, భూతు అధ్యక్షులు కొక్కొండ రాజు, కాగిత బాలునర్సు, దొంతి సత్తయ్య, చిన్నగారి రాజయ్య, మందరాజు, దొంతి నర్సింలు, రేడ్డమైన లింగం, ఎలాగారి ఆంజనేయులు,బోనగిరి చందు, లస్కరి శ్రావణ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ దాస్ ను సన్మానించిన సాదక్ పాషా

గజ్వేల్: 04 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షుడిగా ఎన్నికైన హనుమాన్ దాస్ కు శుభాకాంక్షలు తెలియజేసిన గజ్వేల్ సామాజిక




కార్యకర్త సాదక్ పాషా. గజ్వేల్ పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజు ఫంక్షన్ హాల్ నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక కార్యకర్త సాదక్ పాషా. అనంతరం వారు మాట్లాడుతూ చిన్ననాటి మిత్రుడు హనుమాన్ దాస్ గజ్వేల్ నియోజకవర్గం ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థి సమయంలోనే ఆర్టిస్టుగా మంచి గుర్తింపు తెచ్చుకొని, అంచలంచలుగా ఎదిగి పట్టణంలో ఫ్లెక్సీ ప్రింటర్స్ దుకాణ సముదాయాన్ని ఏర్పాటు చేసుకొన్నారని, హనుమాన్ దాస్ వ్యాపారంలో మరింత అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుతున్నానన్నారు.



## పేదోడి ఆకలిని తీర్చేది ప్రజా ప్రభుత్వమే

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్

సిద్దిపేట జిల్లా ప్రజా కలం ప్రతినిధి ఏప్రిల్ 04.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం కార్యక్రమాన్ని రాయపోలు మండల వీరరెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెట్ల సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తిస్తుందని ఆయన తెలిపారు. గత 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే దొడ్డు బియ్యం ఇచ్చిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం సరఫరా చేస్తే, ప్రజా ప్రభుత్వ పాలనలో పేదల కడుపు నింపడానికి కాంగ్రెస్ పార్టీ సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పాపని నరేష్, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు శాతం రాములు, రాగి దుర్గయ్య, గ్రామ బూత్ అధ్యక్షులు పాపని ఆంజనేయులు, డీలర్ గొల్ల శీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఆయిల్ ఫామ్ పంట సాగుతో...

# రైతులకు అధిక దిగుబడి

### పంట పొలాన్ని పరిశీలించి కోత ప్రారంభించిన చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి



గజ్వేల్:04 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి) ఆయిల్ ఫామ్ పంట సాగుతో రైతులకు అధిక దిగుబడి, ఆర్థిక ప్రయోజనం ఉంటుందని గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్, గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలంలోని అక్కారం శివారులోని రైతు లక్ష్మణ్ సాగు చేసిన ఆయిల్ పంట మొదటి కోతను ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డితో కలిసి కోసిన సందర్భంగా వారు మాట్లాడారు. పంట సాగు చేసి నాలుగేండ్లు పూర్తయిన సందర్భంగా మొదటి కోత ప్రారంభించగా, మార్కెట్లో రూ 20 వేలకు పైగా మద్దతు ధర రానున్నట్లు స్పష్టం చేశారు. ఈ పంట రైతులకు మంచి లాభదాయక పంట కాగా, ప్రభుత్వం నుండి మొక్కలకు, డ్రిప్ పరికరాలకు మరియు నాలుగేళ్ల పాటు పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన, ఇతర సబ్సిడీ ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ పంట సాగులో అంతర పంటలు సాగు చేసి లాభం పొందవచ్చుని, అలాగే ఇతర నూనె గింజల పంటలు సాగుతో పోల్చితే తక్కువ భూమిలో ఎక్కువ దిగుబడి, నూనె ఉత్పత్తి పొందవచ్చని చెప్పారు. ముఖ్యంగా ఆయిల్ ఫామ్ పంట సాగు రైతులకు గణనీయమైన ఆదాయం అందించనుండగా, దేశవ్యాప్తంగా నూనె అవసరాలను తీర్చడానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు.

ఆయిల్ ఫామ్ పంట సాగుకు మన నేలలు అనుకూలం కాగా, పంటలు జీవవైద్యాన్ని కూడా పెంచుతాయని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఆయిల్ ఫామ్ పంట సాగు పై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఈఓలు జ్యోతి, మాధవి, ఫిల్డ్ అసిస్టెంట్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి గత సమస్యను మార్కెట్ పై రుద్దుతున్నారని ఆరోపణ

### డా బీ ఆర్ అంబేద్కర్ మార్కెట్ లో దాడి, బెదిరింపులు




కంటోన్మెంట్ ఏప్రిల్ 04 ప్రజాకలం ప్రతినిధి : బోయిన్పల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో సమస్యల కంటే కమిషన్ ఏజెంట్లు మార్కెట్ కమిటీ మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. కమిషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షులు సోమ దేవేందర్ రెడ్డి తీరును మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు తీవ్రంగా పరిగణించారు.మార్కెట్ తనదే అని బెదిరిస్తూ సెక్యూరిటీ పై దాడి చేశారని ఆరోపించారు. ఇదే విషయం పై చైర్మన్ కార్యాలయం లో మాట్లాడేందుకు వచ్చిన ఆయన తమతో కూడా దురుసుగా వ్యవహరించారాని, ఆఫీస్ లో బల్లగుద్ది సవాలు విసిరారని వెల్లడించారు. మార్కెట్ లో ఒక షాపుకి ఒకే కాంట ఉండాలన్న నియమాలను తుంగలో తొక్కిన దేవేందర్ తన షాప్ పార్ట్ నర్స్ తో కలిసి నిర్వహిస్తున్నారని వెల్లడించారు. మార్కెట్ లో పనిచేసే సెక్యూరిటీ చరణ్ పై దాడి చేసినందుకుగాను తిరుమలగిరి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు స్పష్టం చేశారు. హైదరాబాదులో ఎన్నికల కోడ్ అమలులో ఉండగా మార్కెట్లో ఇటు దేవాలయ పరిసర ప్రాంతాలు ధర్నా చేయడం నియమాలను ఉల్లంఘించినట్లే అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అటు సెక్యూరిటీ పై దాడి చేసినందుకు ఇటు నియమాలను ఉల్లంఘించినందుకు రెండు విధాలుగా కేసులు తప్పవని హెచ్చరించారు.ఇక రైతుల నుంచి 10 శాతం కమిషన్ వసూల్ చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో మార్కెట్ లో నోటీసులు జారీ చేశామని ఈ సందర్భంగా తెలిపారు.మార్కెట్లో లైసెన్సు ఉన్న ఓనర్స్ వ్యాపారం చేయాలి, కానీ పాట్నర్స్ గా మారి దందా నిర్వహిస్తున్నారని తమకు సమాచారం అందిందని స్పష్టం చేశారు. ఇదే విషయంలో 174 దుకాణాలకు నోటీసులు జారీ చేసినట్లు సెక్రటరీ వెంకన్న తెలిపారు. లైసెన్స్ అమ్ముకున్న వారి పై కూడా చర్యలు తీసుకుంటామని,ఇల్లీగల్ దందా చేయవద్దని సూచించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు, వారి సమస్యలను పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ను అందుబాటులోకి తీసుకొస్తామని చైర్మన్ ఆనంద్ బాబు అన్నారు.మరోవైపు సెక్యూరిటీ గార్డ్, కమిషన్ ఏజెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మధ్య గొడవ ఎందుకు అన్ని ప్రశ్నించారు.

**ధర్నాలు చేస్తే పరిష్కారం కావు**

నల్ల బ్యాడ్జ్ లతో ధర్నా చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. మరోవైపు మార్కెట్లో కార్యకలాపాలను పూర్తిగా స్తంభింప చేస్తామని హెచ్చరించడంతో చట్టపరంగా ముందుకు సాగుతామని సెక్రటరీ వెంకన్న తెలిపారు.ఏడు రోజుల ముందే కమిషన్ ఏజెంట్ల అసోసియేషన్ సమాచారం ఇవ్వాలని లేదంటే, చట్టాన్ని మార్కెట్లో అమలుపరిచి మార్కెట్ నియమాల ప్రకారం ముందుకు సాగుతామన్నారు. అదే విధంగా మార్కెట్ యార్డ్ లో జరుగుతున్న అక్రమాలను అవినీతిని వెలికి తీస్తున్నందుకే తమపై పాలక మండలి పట్ల కుట్రలు పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. మార్కెట్ యార్డ్ లో తాము నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తుంటే నిబంధనలు అతిక్రమించే వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఈ విషయమై మార్కెటింగ్ శాఖ మంత్రి, ఉన్నతాధికారులకు నివేదికలు పంపించినట్లు ఉన్నతశ్రేణి కార్యదర్శి వెంకన్న తెలిపారు.ఈ సమావేశంలో మార్కెట్ యార్డు కార్యదర్శి వెంకన్న,వైస్ చైర్మన్ దేవెందర్,కమిటీ సభ్యులు శరత్, రాజేందర్,సంతోష్,రాము,అమీర్, జూలియస్ సంతు,అస్లాం పాల్గొన్నారు

## డ్రైనేజీ సమస్య లేకుండా చర్యలు తీసుకోండి

### కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్

మల్కాజిగిరి,ఏప్రిల్04,(ప్రజా కలం ప్రతినిధి)



డ్రైనేజీ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ అధికారులకు తెలిపారు.మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతమ్ నగర్ రైల్వే ట్రాక్ సమీపంలో నిరంతరం రోడ్డుపై పొంగిపొర్లుతున్న డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ జలమండలి మరియు జిహెచ్ఎంసి అలాగే రైల్వే అధికారులను కోరారు. శుక్రవారం ఆయా శాఖల అధికారులతో కలిసి ఆమె గౌతమ్ నగర్ రైల్వే సమీపంలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ ప్రాంతాన్ని పరిశీలించారు.రాకపోకలు సాగించే ప్రజలకు ఇబ్బంది కలగకుండా డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే విధంగా పైపుల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్,జలమండలి ఏఈ నవీన్,జిహెచ్ఎంసిఐ దివ్య జ్యోతి,మరియు రైల్వే అధికారులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన దుబ్బాక సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 04.

సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోతరాజు స్వామికి 60,000/- వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఆపద కాలంలో ఎంతో అండగా నిలుస్తుందని, భరోసా కల్పిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ వీరమ్మ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ మోసాలపై పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

ప్రజా కలం ప్రతినిధి మెదక్ ఏప్రిల్ 4 రేగోడ్ మండల పరిధిలోని తాటిపల్లి గ్రామములో శుక్రవారం సాయంత్రం మెదక్ జిల్లా కళాబృందం ఆధ్వర్యంలో తాటిపల్లి గ్రామస్తులకు అవగాహన సదస్సు ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై పోచయ్య చెప్పారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆన్లైన్ మోసాలు ఐపీఎల్ బెట్టింగ్ గుర్తుతెలియని వ్యక్తులకు నమ్మి మోసపోవడం తదితర అంశాలపై గ్రామ ప్రజలకు జిల్లా పోలీస్ కళాబృందం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాఠశాలలకు సెలవులు వస్తున్న సందర్భంలో తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులదేనని తమ పిల్లలు స్మార్ట్ ఫోన్లలో గుర్తుతెలియని యాపులు డౌన్లోడ్ చేసుకొని మోసపోకుండా చూడాలని ఐపీఎల్ బెట్టింగ్ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని చెప్పారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కళాబృందం సభ్యులు సురేందర్ ఇసాక్ వారి బృందం రేగోడు పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు ఉన్నారు



# బోయినిపల్లిలో కొలువుదీరిన కేదారేశ్వరుడు

### దక్షిణ భారతదేశంలోనే మొదటి స్పటిక లింగం



కంటోన్మెంట్ ఏప్రిల్ 4 ప్రజా కలం ప్రతినిధి

దక్షణ భారత దేశంలోనే మొదటి ఈశ్వర కేదార్నాథ్ మందిరాన్ని సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఆరో వార్డులో కొలువు తీరాడు. భారతదేశంలోని అరుదైన స్పటికతో కూడిన లింగ దేవాలయాన్ని ప్రతిష్ట చేసినట్లు దేవాలయ నిర్వాహకులు కర్నూల్ పివి రమణ రావు తెలిపారు. 30 ఏళ్ల నుండే దేవాలయంలో ప్రత్యేక పూజలు నవగ్రహాలు, వాటి మందిరాలు కొలువుతీరినట్లు ఆయన స్పష్టం చేశారు కాగా కేదార్నాథ్లో కొలువైన ఈశ్వరుడే ఇక్కడ ప్రతిష్టించడం చాలా సంతోషాన్నిచ్చిందని ఈ సందర్భంగా వెల్లడించారు. స్పటిక లింగం చుట్టూ బంగారు తాపంపేసి భక్తులు తమ భక్తిని చాటినారు. ఇటువంటి దేవాలయం దక్షిణాదిలోనే తొలి దేవాలయం అని ఈ సందర్భంగా ఆలయ పూజారి వెల్లడించారు. తొలగిపోయేందుకు ఈ మందిరంలో స్పటిక లింగానికి పూజలు చేస్తే మృత్యు దోషాలు అయిపోతాయని ఈ సందర్భంగా స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యురాలు నర్మద మల్లికార్జున్, బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ పాల్గొన్నారు. దేవాలయ ప్రతిష్ట సందర్భంగా స్థానిక భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు నిర్వహిం చారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు వ్రతాలు హోమాలను నిర్వహించి స్వామివారికి శాంతిని కలగజేశారు. అనంతరం ఆహార వితరణ కార్యక్రమాన్ని చేపట్టి అన్నదానం చేశారు కార్యక్రమంలో కన్నన్ వి వి ఎస్ రావు, దేవాలయ సభ్యులు ప్రతాప రావు, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.





## మౌలాన్ ఖేడ్ గ్రామంలో ఘనంగా బోనాలు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 04 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని మౌలాన్ ఖేడ్ గ్రామంలో శుక్రవారం గ్రామ దేవతలైన ముత్యాల పోచమ్మ, నల్ల పోచమ్మ, దుర్గమ్మలకు ఘనంగా బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నూతన వస్త్రాలు ధరించి తమ తమ ఇళ్ళలో అందంగా అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకొని బ్యాండ్ చప్పుళ్ల మధ్య అమ్మవార్ల ఆలయాలకు ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం ఆలయాల చుట్టూ ఐదు మార్లు ప్రదక్షిణలు నిర్వహించి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పలువురు మాట్లాడుతూ పాడి పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామస్తులు అంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవార్లను మొక్కుకున్నట్లు తెలిపారు. బోనాలతో ఊరేగింపుగా వెళుతున్న సమయంలో పలువురు శివసత్తులు చేసిన నృత్యాలు చూపరు లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి - బండి రమేష్

కూకట్ పల్లి, ఏప్రిల్ 04, ప్రజా కలం ప్రతినిధి:

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కూకట్ పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ కి చెందిన నరసింహ చారి కి 60,000/- రూపాయలు, బాలనగర్ కి చెందిన సరోజ బీరగోని కి 39,000/- రూపాయలు మరియు అల్లాపూర్ కి చెందిన రైనీ భూలక్ష్మి కి 42,500/- రూపాయల చెక్కులు మంజూరైనవి. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి ధరకాస్తూ చేసుకోగ 1,03,250/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు బండి రమేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, తూము వేణు, పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, దండగుల యాదగిరి, రాఘవేందర్, కుక్కల రమేష్, యుగేందర్, మధు గౌడ్, మేకల రమేష్, మల్లికార్జున్ యాదవ్, మస్తాన్ రెడ్డి, అయాజ్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను ఆదుకుంటాం. ప్రభుత్వ విప్

తుర్కపల్లి, ఏప్రిల్ 04,(ప్రజాకలం ప్రతినిధి)

అకాల వర్షంతో పంట పొలాలు, మామిడి తోటలు నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆదుకుంటామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రముతో పాటు మంచి రోని మామిండ్లు, దయ్యం బండ తండా గ్రామాల్లో అకాల వర్షంతో నష్టపోయిన పంట పొలాలను, తుర్కపల్లి మండల కేంద్రంలో మహమ్మద్ షరీఫ్ మామిడి తోటను పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షంతో



నష్టపోయిన పంటలను అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి రిపోర్ట్ అందించాలని సెల్ఫోన్ ద్వారా కలెక్టర్ తో మాట్లాడారు. ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. నష్టపోయిన రైతు కుటుంబాలను ఓదార్చి తాను అండగా ఉంటామని, నష్టపోయిన బాధితులు అధైర్య పడద్దని ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయిన చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్, రెడ్డి తాసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, మండల వ్యవసాయ అధికారి ఉమాశ్రీ ,నాయకులు బోరెడ్డి రామ్ రెడ్డి పడాల చంద్రం, సోమొల్ల వెంకటేశం ,బోరెడ్డి మహిపాల్ రెడ్డి, రామగోని వెంకటేష్ గౌడ్ ,ఎండి యాకూబ్ ,వల్లపు రమేష్, రైతులు పాల్గొన్నారు

## శ్రీరామ నవమి వేడుకలకు ముస్తాబైన రామాలయం

### - 6న శ్రీరామ నవమి, 7న ఎడ్ల బండ్ల ప్రదర్శన, 9న శ్రీకృష్ణ కళ్యాణం, 11న రథోత్సవం





ఎల్లారెడ్డి ఏప్రిల్ 04 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని రామాలయం శ్రీరామ నవమి వేడుకలకు అంగరంగ వైభవంగా ముస్తాబయింది. గత కొన్ని సంవత్సరాలుగా ఆలయ ధర్మకర్తలైన సిద్ధి వంశీయులు శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలలో ఒకరైన సిద్ధి శ్రీధర్ మాట్లాడుతూ ఈనెల 6న శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా సీతారాముల కళ్యాణం బ్రాహ్మణుల వేదమంత్రోశ్చరణాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. 7న ఎడ్ల బండ్ల ప్రదర్శన ఉంటుందని, 9న శ్రీకృష్ణుని కళ్యాణం నిర్వహిస్తామన్నారు. చివరి రోజైన 11 న రాత్రి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించి భగవంతుని ఆశీర్వాదాలు పొందాలని ఆయన కోరారు.

## సేంద్రీయ సాగుపై శిక్షణకు రాజస్థాన్ వెళ్లిన అడివి లింగాల గ్రామ రైతు ప్రవీణ్

ఎల్లారెడ్డి ఏప్రిల్ 04 ప్రజా కలం ప్రతినిధి : రాజస్థాన్లోని మౌంట్ అబూలో సేంద్రీయ వ్యవసాయంపై జరిగిన శిక్షణకు ఎల్లారెడ్డి మండలంలోని అడివి లింగాల గ్రామానికి చెందిన



రైతు ప్రవీణ్ వెళ్లారు. అక్కడి నుండి శుక్రవారం మొబైల్ ఫోన్లో ప్రజాకలం ప్రతినిధితో ప్రవీణ్ మాట్లాడుతూ రాజస్థాన్లో సస్టైనబుల్ యోగిక్ అగ్రికల్చర్ ప్రోగ్రాం సేంద్రీయ వ్యవసాయ శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి ఆత్మ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా నుంచి ఒక రైతుని ఎంపిక చేయగా, కామారెడ్డి జిల్లా నుండి తనకు అవకాశం వచ్చిందని ప్రవీణ్ తెలిపారు. మూడు రోజులపాటు జరిగే శిక్షణలో తాను పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.

## పంట నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దు

### -జిల్లా కలెక్టర్ హనుమంతరావు

తుర్కపల్లి, ఏప్రిల్ 04,(ప్రజాకలం ప్రతినిధి)

నష్టపోయిన ఏ ఒక్క రైతు కూడా అదైర్యపడొద్దని వారికీ ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు దయ్యం బండ తండాలో నిన్న కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులు, వడగళ్ల వానకు నష్టపోయిన వరి చేనులు, మామిడి తోటలు, కూరగాయల తోటలను



పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి పంటలు అకాల వర్షాల వల్ల ఎన్ని ఎకరాలు నష్టపోయారని దానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం మొత్తం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పంటలను తోటలను పరిశీలిస్తుందని అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం నష్టపోయిన ప్రతి రైతు యొక్క వివరాలు నమోదు చేసుకుని ఆ నివేదికను ప్రభుత్వానికి పంపించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దేశ నాయక్, ఆర్టికల్చర్ అధికారి సుభాషిని, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, మండల వ్యవసాయ అధికారి ఉమాశ్రీ ,అధికారులు పాల్గొన్నారు

## కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు క్రీడ సామాగ్రి అందజేత

### చదువుతో పాటు క్రీడాలలో రాణించాలి

### గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 04.

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో క్రీడ సామాగ్రిని అందజేసిన గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ ఎస్సై రఘుపతి స్నేహితురాలు సిహెచ్. ప్రశాంతి రెడ్డి (అమెరికాలో సాఫ్టేర్ ఇంజనీర్) కేజీబీవీలో ఆట వస్తువులు కొరతగా ఉన్న విషయం ఆమెకు తెలియజేయగా ఆమె వెంటనే స్పందించి పదివేల విలువైన ఆట వస్తువులను కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఏసీపీ పురుషోత్తం రెడ్డి చేతుల మీదుగా శు క్రవారం క్రీడ సామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ఆటవస్తులను పంపించిన ప్రశాంతి రెడ్డిని ఏసిపి ప్రత్యేకంగా అభినందించారు. చదువుతోపాటు ఆటల్లో కూడా పాల్గొని విద్యార్థులు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. విద్య నేర్చుకోవడంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. పిల్లలకు ఏదైనా సమస్యలు ఉ ంటే వెంటనే డయల్ 100 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మహిళలు, బాలికల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మంచిగా చదువుకొని ఉన్నంత స్థానాల్లో స్థిరాప డాలని, తల్లిదండ్రులు ఆశయాలు నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట సీఐ లతీఫ్, రాయపోలు ఎస్సై రఘుపతి, కస్తూర్బా పాఠశాల ఎస్ఓ సుగంధ లత, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి, ఏప్రిల్ 04, ప్రజా కలం ప్రతినిధి:

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేంద్ర మాజీ మంత్రివర్యులు సర్వే సత్యనారాయణ జన్మదినం సందర్భంగా అయన నివాసం లో కలిసి శాలువాతో



సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కె పి హెచ్ బి డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల మైకేల్, సంజీవరావు, రేష్మ, దేవ సహాయం రవి, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, శేషగిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, మోయిస్ తదితరలు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవాలి

తుర్కపల్లి, ఏప్రిల్ 04,(ప్రజాకలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగుల కోసం ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం పథకానికి యువతీ, యువకులు ఈ నెల 14 లోపు ధరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఎస్సి,ఎస్టి ,బీసీ, ఈబిసి,ఈడబ్ల్యుఎస్ కులాలకు సంబంధించిన యువతి, యువకులు ఆన్ లైన్ లో ధరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. 2014 తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం,రేషన్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు లేని వారు మాత్రమే కొత్త ఆదాయ ధ్రువీకరణ పత్రం తీసుకొవాలని,వార్షిక ఆదాయం,1,50,000రూపాయలు కలిగి ఉండాలని తెలిపారు. ధరఖాస్తుదారులు స్వీయ అనుభవం, పరిజ్ఞానం ఉన్న యూనిట్ నే ఎంపిక చేసుకోవాలని,మంజూరి అయిన యూనిట్ కాస్ట్ లో 80% యూనిట్ సామాగ్రి ఇచ్చే సప్లయర్ కు బ్యాంకు చెక్ ఇస్తారని,మిగిలిన 20% అమౌంట్ యూనిట్ పెట్టిన తరువాత సామాగ్రి సప్లయ్ దారుడికి చెక్ ఇస్తారని తెలిపారు. కుటుంబం లో ఒకరికి మాత్రమే స్వయం ఉ పాధిపథకం మంజూరి చేస్తారని తెలిపారు.

## నష్టపరిహారం అందించాలి

తుర్కపల్లి, ఏప్రిల్ 04,(ప్రజాకలం ప్రతినిధి)

అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం లో అకాల వర్షంతో దెబ్బతిన్న పంట పొలాలను, మామిడి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వము, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేయకపోవడం వల్లనే రైతులు నష్టపోయిన నష్టపరిహారం కోసం చూడవలసి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా రైతులను దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బానోతు శత్రు నాయక్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పకీరు రాజేందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు



## ఘనంగా ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం



గజ్వేల్:04 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి): గజ్వేల్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం సిద్దిపేట జిల్లా ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రజ్ఞాపూర్ నుండి గజ్వేల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు నరేష్ రెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సంతోష్, గజ్వేల్ నియోజక వర్గం అధ్యక్షులు హనుమాన్ దాస్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ ఐక్యంగా ఉండాలని, కోరుకుంటూ ఫ్లెక్సీ ప్రింటర్స్ వ్యాపారం రోజు రోజుకు నష్టాల్లో వెళుతుందని ముడి సరుకు ధరలు పెరిగిన ఫ్లెక్సీ ప్రింటర్స్ రెట్లు పెంచడం లేదని త్వరలో మనం అందరం కలిసి నిర్ణయించే ధరల ప్రకారమే ముందుకు సాగాలని అన్నారు. పోటీ తత్వానికి వెళ్లి మనం నష్టపోకుండా చూడాలని కోరారు, అలాగే ప్రభుత్వం ఫ్లెక్సీ ప్రింటర్స్ వారికి అండగా ఉ ండాలని ఆకాంక్షించారు, సామాన్యులను అసామాన్యులను చేసేదే ఫ్లెక్సీ ప్రింటర్స్ అని, ఫ్లెక్సీ ప్రింటర్స్ వారికి ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, ఖదీర్, శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి అనిల్ కుమార్, గజ్వేల్ నియోజకవర్గ ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్, జనరల్ సెక్రెటరీ అనిల్ గౌడ్, కోశాధికారి వెంకట్ గౌడ్, కార్యవర్గ సభ్యులు, లక్ష్మీనారాయణ, శేఖర్, పాష, రామకృష్ణ, నవీన్, కరుణాకర్, హరి గౌడ్, నర్సింలు, నరేష్, సతీష్, కరుణాకర్, సునీల్, బాలగోని రేఖ గౌడ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు



# అక్రమాలకు పాల్పడే వారికి కఠిన చర్యలు తీసుకోవాలి



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)ఏప్రిల్ 04:

దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ పథకాన్ని పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారితో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సన్నబియ్యం పంపిణీపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు చెందిన వారు కూడా నాణ్యమైన సన్నబియ్యంతో కూడిన భోజనం చేయాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. సుమారు 13వేల కోట్ల రూపాయల భారం పడుతున్నప్పటికీ, పేద కుటుంబాల కోసం ఈ పథకాన్ని చేపట్టిందని అన్నారు. ఈ పథకం ద్వారా 'ఆహార భద్రత'ను ఆచరణాత్మక రూపంలో కల్పించినట్లు అయ్యిందని, రాష్ట్రంలోని సుమారు 80 నుండి 84 శాతం మంది నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం అందుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ స్పష్టం చేశారు. దీని ఔన్నత్యాన్ని గుర్తిస్తూ, అన్ని జిల్లాలలో ప్రతీనెలా సజావుగా సన్న బియ్యం పంపిణీ జరిగేలా అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. ఇదివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా బియ్యం సరఫరా చేశాయని, 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని మంత్రి అన్నారు. ప్రస్తుతం సన్న బియ్యం పంపిణీ విజయవంతం అవుతోందని, ప్రజలు సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు. కాగా, రేషన్ దుకాణాలకు బియ్యం నిల్వలు సకాలంలో చేరుకునేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, రవాణావరమైన ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో కూడిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి రేషన్ డీలర్ వద్ద ఆహార భద్రత కార్డులలోని సభ్యుల సంఖ్యకు అనుగుణంగా పూర్తి స్థాయిలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.సన్నబియ్యం పంపిణీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎక్కడైనా అవినీతి, అక్రమాలకు పాల్పడితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 6న శ్రీరామ నవమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం పర్యటనకు హాజరు కానున్నారని, ఈ సందర్భంగా సన్నబియ్యం స్వీకరించిన దళిత గిరిజన కుటుంబాలతో కలిసి సీఎం భోజనం చేస్తారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్నబియ్యం పథకం ప్రాముఖ్యతను చాటేలా జిల్లాలలో కూడా వీల్కైతే ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించి, నిరుపేదల ఇళ్లలో, కాలనీల్లో వారితో కలిసి సన్నబియ్యంతో వండిన భోజనం చేయాలని, పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్, మెప్మా పీ.డీ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## శివాజీ విగ్రహ ఏర్పాటు వాయిదా

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 04:

ఏర్గట్ల మండల కేంద్రంలో శివాజీ విగ్రహ ఏర్పాటులో ఉద్రిక్తత నెలకొంది. వివరాల్లోకి వెళ్తే.. యువజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం శివాజీ విగ్రహాన్ని ప్రతిష్టించారు. అయితే అక్కడికి చేరుకున్న పోలీసులు విగ్రహ ఏర్పాటుకు అనుమతిలేదని అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, యువజన సంఘాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కార్యక్రమాన్ని అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు కూడలిలో బైఠాయించారు. శివాజీ విగ్రహం ఏర్పాటును 10 రోజులకు వాయిదా వేశారు. అనుమతి తీసుకుని విగ్రహం ఏర్పాటు చేసుకోవాలని ఏసిపి వెంకటేశ్వర రెడ్డి చెప్పడంతో 10 రోజుల్లో అనుమతి తీసుకొని శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని యువజన సంఘాల సభ్యులు తెలియజేశారు.

## సన్న బియ్యం కంటే సమాన భూమి పంపిణీ చేయండి

### ధర్మ సమాజ్ పార్టీ మోర్తాడ్ మండల అధ్యక్షుడు ఉమేష్ మహారాజ్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 04:

జిల్లా నిజామాబాద్, మోర్తాడ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఉమేష్ మహారాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని స్వాగతిస్తూనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి భూమిని సమానంగా పంపిణీ చేయాలని అప్పుడే ఆకలి అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం ఏర్పడుతుంది అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏండ్లు అయినప్పటికీ ఆర్టికల్ 21 ప్రకారం మనిషికి జీవించే హక్కు ముఖ్యమని భావించి జీవించడానికి అవసరమైన పోషకాహారాన్ని ప్రభుత్వాలు ప్రజలకు అందించ లేకపోతున్నాయి. మన రాష్ట్రంలో శ్రామిక ప్రజలు ప్రతిరోజు కూలి పని చేస్తే గాని పూట గడవని, పోషకాహార లోపంతో రక్తహీనతతో అనారోగ్యం పాలవుతూ వారి శరీరాలు ఎముకల గూడుల మారిపోతున్నాయనీ ఆవేదన వ్యక్తపరిచారు. దీనికి కారణం ప్రభుత్వాల విషపూరితమైన నిర్లక్ష్య వైఖరి. మార్కెట్లో నిత్యవసర వంట సరుకుల ధరలు పెరిగిపోతుంటే పేదలకు వాటిని కొనే ఆర్థిక స్తోమత ఉండడం లేదు. ప్రతి రేషన్ కార్డుదారునికి బియ్యంతో పాటు పప్పు ధాన్యాలు గోధుమలు వంటనూనె గృహ వసరాలకు ఉపయోగపడే సరుకులు న్యూట్రిషన్ ఫుడ్ ను సబ్సిడీతో పంపిణీ చేయడంలో విఫలమైందని విమర్శించారు. పేద ప్రజలు సాగు చేసుకుంటున్నా అసైన్డ్ భూములను సైతం ప్రభుత్వాలు బలవంతంగా లాక్కొని కార్పొరేట్ వ్యవస్థలకు కట్టబెడుతున్నాయనీ ఆరోపించారు. తమ సొంత భూమి చేతిలో ఉన్నప్పుడు శ్రామిక ఉత్పత్తి కులాల సాగుబడిలో ఆహార ఉత్పత్తి జరిగి ప్రజల ఆకలి తీరుతుంది. ప్రతి ఒక్కరు పోషకాహారంతో ఆరోగ్యంగా ఉండగలుగుతారనీ హితబోధ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కంటే సమాన భూ పంపిణీ చేయడం ద్వారా సబ్బండ వర్గాలకు అభివృద్ధి చేకూరీ ఆత్మగౌరవం ఏర్పడుతుందని ఈ సందర్భంగా ఉమేష్ మహారాజ్ అన్నారు.




## బెట్టింగ్ యాప్ లపై అప్రమత్తం

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఏప్రిల్ 04:

బెట్టింగ్ యాప్ లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వీటికి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ గేమింగ్ యాక్ట్ ప్రకారం ఆన్లైన్ ఆఫ్ లైన్ బెట్టింగ్ అనేది మన రాష్ట్రంలో పూర్తిగా నిషేధమన్నారు.తక్కువ సమయంలో సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించాలనే భ్రమలో పడి యువత, విద్యార్థులు కొందరు ఆ యాప్ లకు బానిసలుగా మారి, అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని పేర్కొన్నారు. ఇన్ ఫ్లుయెన్సర్లు చెప్పారని,సోషల్ మీడియాలో వచ్చిన లింక్ లను క్లిక్ చేసి బెట్టింగ్ ఆడవద్దని హితవు పలికారు. ఈజీ మనీ కోసం పెడదారులు పట్టొద్దన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

అడ్డగూడూర్/ఏప్రిల్ 04(ప్రజాకలం ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం వెల్దేవి గ్రామానికి చెందిన జూలూరి వెంకటమల్లు అనారోగ్యంతో మృతి చెందారు.వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన టి.పి.సి.సి రాష్ట్రకాంగ్రెస్ నాయకులు రొడ్డ మల్లేష్.కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మంటిపల్లి గంగయ్య మాజీ డైరెక్టర్ బోడ యాదగిరి మాజీ ఉపసర్పంచ్ కోటమర్తి జలంధర్ సీనియర్ నాయకులు నీర్మాల వెంకన్న కోటమర్తి మల్లేష్ ఊడుగు పరశురాములు కాంగ్రెస్ యువనాయకులు మొలుగూరి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు నిర్వహించిన జై బాపు.. జై భీమ్. జై సంవిధన్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్




ప్రజాకలం/ జగద్గిరిగుట్ట కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 126 డివిజన్ జగద్గిరిగుట్ట పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ డివిజన్, మండల స్థాయి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఒక్క బస్తి నుండి మరొక బస్తికి మహాత్మ గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్ ల చిత్రపటాలతో పాదయాత్రను చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవలే బిజెపి ప్రభుత్వం మహాత్మగాంధీ వారసత్వాన్ని, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించడం చాలా బాధాకరం అన్నారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధన్ కార్యక్రమం క్షేత్రస్థాయిలో 26 జనవరి 2026 సంవత్సరం పాటు జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలలో సన్నాహక సమావేశాలు, పాదయాత్రలు నిరంతరాయంగా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, కృష్ణగౌడ్, రషీద్, ఐలయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ , స్వాతి, నరేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, రవికుమార్, తిరుమలరెడ్డి, జనార్ధన్, కౌసల్య, చంద్రకళ, సాయి, ప్రవీణ్, అనిత మరియు డివిజన్, మండల, బూత్ స్థాయి నాయకులు, మహిళలు, కాలనీ వాసులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో పేదలకు మేలు - సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

వలిగొండ ఏప్రిల్ 4 ప్రజాకలం:ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలందరూ కూడా ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని,ఈ సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి అన్నారు.మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో రేషన్ దుకాణంలో సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో ప్రజా పంపిణీ ద్వారా ఇకపై ప్రతి నెల దొడ్డు బియ్యంకు బదులుగా సన్నబియ్యం అందజేయడం జరుగుతుందన్నారు.ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని తెలిపారు.సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్,గ్రామశాఖ అధ్యక్షుడు దేశబోయిన బాలస్వామి,మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కందుల శ్రీను,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎంపీటీసి గాడిపల్లి యాదయ్య,నాయకులు సిరికొండ జహంగీర్,కందుల మహేష్,బద్దం నర్సింహ,కందుల నర్సింహ,పంతంగి వెంకటేష్, చిట్టబోయిన రమేష్,కందుల శేఖర్,దుబ్బ మహేష్,పొన్నం హరి,కందుల లింగస్వామి,కందుల ఉప్పలయ్య,రేషన్ డీలర్ శ్రీలత,మహిళలు తదితరులు పాల్గొన్నారు




## ఎల్లమ్మ ఆలయానికి లక్ష ఏడు వేల రూపాయల విరాళం అందజేసిన మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి

శామీర్ పేట / ఏప్రిల్ 04 ( ప్రజా కలం ప్రతినిధి ) :

శామీర్ పేట మండలంలోని మజీద్ పూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి మజీద్ పూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి శుక్రవారం లక్ష ఏడు వేల రూపాయలను ఆలయ గౌడ సంఘం నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తన వంతు అందజేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఆలయ నిర్మాణనికి తోటుపాటు అందిచలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో అబ్బాగౌని జెగదీష్ గౌడ్, అబ్బాగౌని భాస్కర్ గౌడ్, గర్మాపురం నర్సింగ్ రావు గౌడ్, అబ్బాగౌని వెంకటయ్య గౌడ్, అబ్బాగౌని లింగమయ్య గౌడ్, శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మూసికి పోటెత్తిన వరద

### - భీమలింగ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీవాగు
### -మూసి ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### - ఎస్ఐ యుగంధర్ గౌడ్

వలిగొండ ఏప్రిల్ 4 ప్రజాకలం: గురువారం సాయంత్రం హైదరాబాద్ తో పాటు శివారు ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి మండల పరిధిలోని సంగెం సమీపంలో భీమలింగం మూసికి వరద పోటెత్తింది.దీంతోపాటు మూసి పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో మూసినదికి వరద పోటే త్తడంతో ముసినది మహొరీగ్రరూపం దాల్చింది. మూసినది వద్ద లోలెవెల్ బ్రిడ్జ్ పై నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో పోలీసులు, అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు.స్థానిక ఎస్ఐ యుగంధర్ గౌడ్ తమ సిబ్బందితో భారీకెడ్లను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై యుగంధర్ మాట్లాడుతూ మూసి ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలకు సూచించారు.దీంతో సంగెం, బొల్లేపల్లి,భువనగిరి, చౌటుప్పల్ మండలాల ప్రజలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.







## హైదరాబాద్ ప్రెస్ క్లబ్ డైరీ 2025 ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్, ఏప్రిల్ 4 (ప్రజాకలం ప్రతినిధి):

హైదరాబాద్ 2025 సంవత్సరపు నూతన డైరీ ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన క్యాంప్ కార్యాలయం లో శుక్రవారం నాడు విడుదల చేశారు. ప్రెస్ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షులు ఎల్.వేణుగోపాలనాయుడు, ప్రధాన కార్యదర్శి ఆర్.రవికాంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు కె.శ్రీకాంత్రావు,సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు బ్రహ్మాండభేరి గోపరాజు, పి.బాపురావు, టి.శ్రీనివాస్ తదితరులు డైరీ ఆవిష్కరణలో పాల్గొన్నారు.జర్నలిస్టుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తుందని భట్టి తెలిపారు.ప్రెస్ క్లబ్ కు స్థలాన్ని కేటాయించాలని అధ్యక్ష ,ప్రధానకార్యదర్శులు, పాలకమండలి ఉపముఖ్యమంత్రి ని కోరారు. ప్రభుత్వం నుంచి ప్రెస్ క్లబ్ కు ముఖ్యంగా జర్నలిస్టులకు పూర్తి సహాయసహకారాలు అందిస్తామని భట్టి హామీనిచ్చారు.సోమాజిగూడా లోని ప్రెస్ క్లబ్ కు ప్రస్తుత స్థలం కేటాయింపు కోసం ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ పాలకమండలి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి పూల మొక్కను బహూకరించి శాలువాతో సత్కరించారు.





## సిద్దిపేట అమ్మాయి(అశ్ర నర్మిన్) కు స్టేట్ ఫస్ట్ ర్యాంక్

హైదరాబాద్, ఏప్రిల్ 4 (ప్రజాకలం ప్రతినిధి):

ఎక్స్ ఫ్లోరా ది నాలెడ్జ్ ఒలంపియాడ్ నిర్వహించిన 2024-2025 సిద్ధిపేట లో జరిగిన జనరల్ నాలెడ్జ్ ఎగ్జామినేషన్ లో మాస్టర్ మైండ్ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న సజీద్‌పురకు చెందిన అశ్రా నర్మిన్ D/o షేక్ నజముద్దీన్ స్టేట్‌లో మొదటి స్థానం సాదించినందున ఆమెను హైదరాబాద్ లోని రవీంద్ర భారతి అడిటోరియంలో జరిగిన అవార్డు సెరోమోనీ కార్యక్రమంలో చీఫ్ గెస్ట్ హాజరైన వి విలక్ష్మి నారాయణ (ఎక్స్ జాయింట్ డైరెక్టర్ సెంట్రల్ బ్యూరో అఫ్ ఇన్వెస్టిగేషన్ సిబిఐ) చేతుల మీదుగా అవార్డును పొందారు. ఈ కార్యక్రమంలో Dr.శ్రీనివాస రావు (ఎక్స్ ఇండియన్ ఆర్మీ ఆఫీసర్), Dr.టి విశ్వం (ప్రొఫెసర్ గీతం స్కూల్ ) జోసెఫ్ రత్న జయాకర్ మరియు గెస్ట్ అఫ్ హానర్ గా మాస్టర్ మైండ్ స్కూల్ ఛైర్మెన్ రాజు సంఘాని పాల్గొన్నారు.

## హరిత విప్లవం ఆద్యుడు డాక్టర్ బాబు జగజీవన్ రామ్



### - జీడిమెట్ల రవీందర్ పర్యావరణవేత్త

మునుగోడు ఏప్రిల్ 4 (ప్రజాకలం ప్రతినిధి):

భారతదేశ హరిత విప్లవానికి అధ్యుడు పార్లమెంట్లో మొట్టమొదటిగా హరిత విప్లవంబిల్లు ప్రవేశపెట్టిన ఘనత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ది అని అన్నారు.దేశ ఉప ప్రధానిగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా కీర్తించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని పర్యావరణవేత్త జీడిమెట్ల రవీందర్ ఆయన జన్మదిన సందర్భంగా గుర్తు చేశారు.



## రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులను మర్యాదపూర్వకంగా కలిసిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ

హైదరాబాద్,ఏప్రిల్04,(ప్రజా కలం ప్రతినిధి) హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ శుక్రవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము,ఉపరాష్ట్రపతి భవన్ లో ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారికి పూల బొకేలు, జ్ఞాపికలను అందజేసి సన్మానించారు.



## సొమ్ము కేంద్ర ప్రభుత్వానిది సోకు రాష్ట్ర ప్రభుత్వానిదా?

### రేషన్ షాపులను సందర్శించిన బిజెపి నాయకుడు బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి

బాలాపూర్, ఏప్రిల్ 04, (ప్రజా కలం)

సొమ్ము కేంద్ర ప్రభుత్వానిది సోకు రాష్ట్ర ప్రభుత్వానిదా అని బిజెపి నాయకుడు బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి ప్రశ్నించారు. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం మీర్పేట్ కార్పొరేషన్ లో ఉన్న రేషన్ షాపులను సందర్శించిన బిజెపి నాయకులు. కార్పొరేషన్ 1. బిజెపి అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో భారతీయ



జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి మీర్ పెట్ లో 7 రేషన్ షాపులను, సందర్శించి అక్కడ మోడీ గారి ఫోటోను అతికించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఇస్తున్నటువంటి రేషన్ బియ్యంని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. అయితే ఈ సన్న బియ్యం 5 కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందిఅని.ఒక్క కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలజేయడం జరిగింది. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు అని ముందుగా ప్రజలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఆరు గ్యారెంటీలు అమలు పరచాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు. కీసర హరినాథ్ రెడ్డి ,,డి కిషోర్ ధ్యాసాన్ని తిరుపతిరెడ్డి దినేష్ , సాదు వేణుగోపాల్ రెడ్డి, కోట్ల గోపాల్, ఆకుల రాజు, అంజిరెడ్డి. ప్రశాంత్ రెడ్డి పాండురంగారెడ్డి, శ్రీనివాస్ గుప్తా,సంపట్ల అనిల్, శ్రీనివాస్ , జైపాల్ రెడ్డి,నవీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## దళిత మహిళల పై తప్పుడు కథనాలకు మూల్యం చెల్లించాల్సిందే






కంటోన్మెంట్ ఏప్రిల్ 4 ప్రజా కలం ప్రతినిధి

దళిత మహిళ పట్ల అసభ్యంగా మాట్లాడుతూ తనని అవమానిస్తున్న తీరును నేషనల్ అంబేద్కర్ సేన స్టేట్ ప్రెసిడెంట్టి రాజేష్ తీవ్రంగా ఖండిచారు. భద్రాచలం కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో ని సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల మున్సిపల్ గా పనిచేస్తున్న మహిళలు వేధిస్తున్న తీరు అందుకు నిదర్శనం అన్నారు. తాను చెయ్యని తప్పుకు శిక్ష అనుభవించేలా బలి పశువును చేస్తున్నారని ఆయన ఆరోపించారు. స్వరూప రాణి వృత్తి ప్రిన్సిపాల్ గా 20 ఏళ్లగా సేవలు అందిస్తుంది.తన సేవలతో ఎంతో మంచి పేరు ప్రక్యాతులు సంపాదించారాని స్పష్టం చేశారు.ఈ మధ్యకాలంలో తనమీద లేనిపోని ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయని వెల్లడించారు. ఇక బాలికలు నివాసం ఉంటూ విద్యను అభ్యసించే ఈ ప్రాంగణంలోనికి కలెక్టర్ ఆదేశాల లేనిది ఎవరు కూడా స్కూలు లోపలికి అనుమతి ఇవ్వొద్దని ఆదేశాలు. గురుకులం లోపల చోటు చేసుకున్న సంఘటనలు, సమాచారము బయటకు ఎలా వెళ్తుందని సమీక్షించారు.

స్థానికంగా ఇక్కడే పని చేస్తున్న ఔట్ స్టోర్ ఉద్యోగులు ఈ విషయంను బయటకు విడుదల చేసినట్లుగా స్కూల్ ప్రిన్సిపల్ గమనించారు. మరోవైపు తప్పుడు ప్రచారాలు చేసి మానసికంగా ఇబ్బంది గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన మంచితనాన్ని చెడుగా ప్రచారం చేస్తున్నారని ప్రిన్సిపాల్ బోరున విలపించారని తెలిపారు.స్కూల్లో తన సొంత పిల్లల్లాగా చూసుకుంటూ వాళ్లకి ఎలాంటి కష్టాలు వచ్చినా అన్ని విధాలుగా అండగా నిలిచి తాను ఉన్నా అని ధైర్యం చెప్పే మహిళా స్వరూప రాణి అన్నారు.

కానీ ఒక దళిత మహిళని కించపరిచే విధంగా అవమానించ డం సరికాదన్నారు.ఆ స్వరూప రాణి పక్షాన దళిత సంఘాలు కలిసి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, సంక్షేమ శాఖ అధికారులను కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. దళిత మహిళల పై తప్పుడు ప్రచారాలు చేస్తూ మానసికాన్ని ఇబ్బంది పెడుతున్నారు వాళ్ళ పై చర్య తీసుకునే విధంగా ముందుకు సాగుతామన్నారు.దళితుల మహిళల పట్ల ఇలా దుష్ ప్రచారం చేసే వారిని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

## మార్కెట్ చైర్మెన్ పై కమీషన్ ఏజంట్ల తీవ్ర ఆరోపణలు

### కక్ష్య పూరితంగా వ్యవహరి స్తున్నారని నల్ల బ్యాడ్జీలతో నిరసన

కంటోన్మెంట్ ఏప్రిల్ 4 ప్రజా కలం ప్రతినిధి

బోయినపల్లిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో విభేదాలు ఒక్కసారిగా వెలుగు చూశాయి. మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన ఆనంద్ బాబు రెండు నెలల్లోనే దురుసుగా,కక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపిస్తూ మార్కెట్ యార్డులోని కమీషన్ వ్యాపారస్తులు శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. గత కొన్నేళ్లుగా బోయిన్ పల్లి కూరగాయల మార్కెట్లో వ్యాపారం చేస్తున్న తమ పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ఆందోళనకు దిగారు. చైర్మన్ వైఖరికి నిరసనగా మార్కెట్లో క్రయవిక్రయాలను నిలిపివేశారు. ఉదయం 9 గంటల వరకు మార్కెట్ లో క్రయవిక్రయాలు నిలిపినట్లు పేర్కొన్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆయన కార్యాలయం ఎదుట శాంతియుత ప్రదర్శన చేపట్టారు. వెంటనే క్షమాపణలు చెప్పాలని,



లేనిపక్షంలో మార్కెట్ యార్డు బంద్ కు పిలుపు ఇస్తామని హెచ్చరించారు. తమకు న్యాయం జరిగే వరకు మూడు రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. మార్కెట్లో జరుగుతున్న నిరసన కార్యక్రమాన్ని తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి వారి నివారించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున నిరసనలు చేయడానికి అవకాశం లేదని సూచించారు. దీంతో మార్కెట్ యార్డ్ వద్ద నిరసన తెలిపిన వారు స్థానిక దేవాలయంలోకి వెళ్లి నినాదాలు చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సోమ దేవేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మిర్యాల శ్రీనివాస్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com